




# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 279 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 15 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :279 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 15 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- తొలుత సైప్రస్, తర్వాత కెనడా, చివరగా క్రొయేషియాలను సందర్శన
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి



వివరాలు 2లో..

## అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- తల్లికి వందనంపై చంద్రబాబు మాట తప్పారంటూ రోజా ఫైర్
- కేంద్రీయ విద్యాలయాల్లో చదివేవారిని అనర్హులను చేశారని ఆరోపణ
- మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ అంటూ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:తల్లికి వందనం పథకం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పుతోందని, తల్లులను మోసం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల

వివరాలు 2లో..



## నా తండ్రి ఇలాగే మరణించారు.. వారి బాధను అర్థం చేసుకోగలను

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష
- దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- హోంశాఖ సెక్రటరీ నేతృత్వంలో మరో ప్రత్యేక బృందం
- లభ్యమైన బ్లాక్ బాక్స్, విశ్లేషణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:"నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను

వివరాలు 2లో..

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం
- దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం
- కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా



పెన్ పవర్ డెస్క్: శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక

వివరాలు 2లో..

# రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

## చంద్రబాబుపై వైయస్ జగన్ ఫైర్

- రైతులను పరామర్శించడానికి వెళ్తే టీడీపీ వాళ్లను ఉసిగొల్పుతారా..?
- మా ప్రోగ్రాం డైవర్ట్ చేసేందుకు ఇలా చేయించడం దుర్మార్గం
- సోషల్ మీడియా వేదికగా మాజీ సీఎం జగన్ ఫైర్



పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో నిరసనల పేరిట ఉద్రిక్తతలకు కారణమైనవాళ్లను వదిలేసి.. అమాయక ప్రజలపై, రైతులపైనా కేసులు పెట్టడాన్ని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి( తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యను డైవర్ట్ చేయడానికి చంద్రబాబు సర్కార్ చేయిస్తున్న మరో దుర్మార్గమని ఎక్స్‌లో మండిపడ్డారాయన. చంద్రబాబు గారూ.. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతుంటే, వారిని పరామర్శించి భరోసా ఇవ్వడానికి ప్రకాశం జిల్లా పొదిలి నేను వెళ్తే, ఆ కార్యక్రమాన్ని డైవర్ట్ చేయడానికి మీరు కుట్ర చేయడం భావ్యమా?. రైతులను పరామర్శించే ఈ కార్యక్రమానికి సంఘీభావంగా దాదాపు 40 వేలమంది రైతులు, ప్రజలు తరలివస్తే, మేం వెళ్తున్న మార్గంలో మీరు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారు. కాని ప్రజలు, రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారు.

వివరాలు 2లో..

## వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

- తల్లికి వందనంపై వైసీపీ ఆరోపణలు
- రూ.13 వేలు ఇచ్చి మిగతా రూ.2 వేలు లోకేశ్ జేబులోకి వెళ్లాయని ఆరోపణ
- తీవ్రంగా స్పందించిన మంత్రి సవిత
- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఫైర్

వివరాలు 2లో..



## పాములేరు వాగులో ఇద్దరు యువకులు గల్లంతు....

### ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు... మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ....

**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూన్14:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం పాములేరు వాగులో శనివారం మధ్యాహ్నం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. విజయవాడకు చెందిన పదిమంది స్నేహితులతో మారేడుమిల్లి విహారయాత్రకు వచ్చి పాములేరు వాగులో స్నానం చేస్తుండగా సాదిక్(23),రవితేజ(30) గల్లంతు అయ్యారని మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ తెలిపారు.తోటి స్నేహితులు వారిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలం అయ్యారని పేర్కొన్నారు.ఎస్డీఆర్ఎఫ్ బృందాలు,సహకారంతో మారేడుమిల్లి పోలీసులు,గాలింపు చర్యలు చేపట్టామని సీఐ అన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!



- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడి అవతారం
- మున్సిపల్ ఆఫీస్ నుంచి గాంధీనగర్‌కు స్వయంగా చెత్త వాహనం డ్రైవింగ్
- ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పన
- పారిశుద్ధ్య కార్మికుల పనితీరును నేరుగా పరిశీలించిన ఎమ్మెల్యే

పెన్ పవర్ డెస్క్:నల్గొండ జిల్లా మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడిగా మారి అందరినీ ఆశ్చర్యపరిచారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశగా ఆయన ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం మున్సిపల్

వివరాలు 2లో..

## జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

### వైసీపీ ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు, మరో 15 మంది అరెస్ట్

- ఈ నెల 11న పొదిలిలో పర్యటించిన జగన్
- వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు
- ఎమ్మెల్యే బూచేపల్లికి పోలీసుల నోటీసులు, కొనసాగుతున్న అరెస్టులు

పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలిలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా, మరో 15 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

వివరాలు 2లో..



## విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

### మోదీకి లేఖ రాసిన కేఏ పాల్

- అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు
- పౌర విమానయాన శాఖకు రామ్మోహన్ నాయుడు తగరని పాల్ అభిప్రాయం
- మంత్రి ఉత్సాహవంతుడే అయినా, అనుభవం, పరిణతి లేవని వ్యాఖ్య
- సున్నితమైన, సాంకేతిక శాఖ నిర్వహణ కష్టమని పేర్కొన్న పాల్
- ఆ శాఖను రామ్మోహన్ నుంచి వెనక్కి తీసుకోవాలని ప్రధాని మోదీకి సూచన



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజధాని ఏంటంటే?

వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు.

**అదే ప్రధాన కారణమయితే...**

అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట.

**వేల కోట్లు పోసి...**

రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు. అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది.

**మం నలభై వేల ఎకరాలను...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.

### నా తండ్రి ఇలాగే మరణించారు..

# వారి బాధను అర్థం చేసుకోగలను

- మొదటి పేజీ తరువాయి

పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు.శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు.దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు చెత్త సేకరణ వాహనాన్ని ఆయనే స్వయంగా నడుపుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాలినడకన ఇంటింటికీ తిరుగుతూ పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను స్థానికులకు తెలియజేశారు. ప్రజల నుంచి చెత్తను సేకరించారు. అంతకుముందు, పారిశుద్ధ్య కార్మికులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు వారి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. మిర్యాలగూడను ఒక పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

### ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ

# పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది.

**సైప్రస్ పర్యటన**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు.

**కెనడాలో జీ-7 సదస్సు**

ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ-7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ-7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)-ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

**చారిత్రక క్రొయేషియా పర్యటన**

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు.

క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్-క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్ఠం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడంతో ముడి చమురు ధరలు అమాంతం పెరిగాయి. కీలకమైన పశ్చిమాసియా ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్న ఆందోళనలతో, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర శనివారం బ్యారెల్‌కు 6 డాలర్లకు పైగా పెరిగి, ఐదు నెలల గరిష్ఠ స్థాయి 78 డాలర్లకు చేరింది. ఇరాన్ కూడా టెల్ అవీవ్‌పై దాడులకు దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ పరిణామాల వల్ల ఇంధన వ్యయాలు పెరిగి, రవాణా ఖర్చులు కూడా అధికమవుతాయి. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న భయాలతో అమెరికా స్టాక్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ విశ్లేషకుల ప్రకారం, ఈ దాడులు సమీప భవిష్యత్తులో చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దోహదపడినప్పటికీ, చమురు ఎగుమతులపై ప్రత్యక్ష ప్రభావం పడితే తప్ప ఈ ధరల ఒత్తిడి నిలకడగా ఉండకపోవచ్చు. "గతంలో ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పరం దాడులు చేసుకున్నప్పుడు కూడా ధరలు పెరిగాయి, కానీ పరిస్థితి అదుపులోకి వచ్చి, చమురు సరఫరాపై ప్రభావం లేదని తేలగానే తగ్గాయి" అని ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ స్వల్పకాలిక చమురు విశ్లేషణ విభాగం హెడ్ రిచర్డ్ జోస్విక్ ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. భారత్ నేరుగా ఇరాన్ నుంచి పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేసుకోకపోయినప్పటికీ, తన అవసరాల్లో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇరాన్, అరేబియా ద్వీపకల్పం మధ్య ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్, ప్రపంచ ఎల్ఎన్‌జి వాణిజ్యంలో దాదాపు 20 శాతం, గణనీయమైన ముడి చమురు ఎగుమతులకు కీలక మార్గం. ఈ మార్గంలో ఏదైనా అంతరాయం ఏర్పడితే, భారత్‌కు ప్రధాన సరఫరాదారులైన ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈల నుంచి చమురు రవాణాకు ఆటంకం కలగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇది భారత ఎగుమతులపై కూడా సమయం, వ్యయాల పరంగా ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో ఈ కీలక మార్గాన్ని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించిన సందర్భాలున్నాయి. అయితే, ఒపెక్ ప్లస్ దేశాలు జూలైలో ఊహించిన దానికంటే అధిక ఉత్పత్తి పెంపును ప్రకటించడంతో, ప్రాథమికంగా చమురు మార్కెట్లు బాగానే సరఫరా అవుతున్నాయని, ఇరాన్ సరఫరా కోతలను కూడా సర్దుబాటు చేయవచ్చని ఎంకే గ్లోబల్ అనే ఆర్థిక సేవల సంస్థ నివేదిక పేర్కొంది. ప్రస్తుతానికి, మార్కెట్లు అప్రమత్తంగా ఉన్నాయి.

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- మొదటి పేజీ తరువాయి

ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు.ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.

"ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై

జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.

# జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

- మొదటి పేజీ తరువాయి

ఈనెల 11వ తేదీన మాజీ జగన్ పొదిలి పర్యటనకు వచ్చినప్పుడు శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగిందని పోలీసులు గుర్తించారు. వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. జగన్ పర్యటన రోజున వైసీపీ కార్యకర్తలు బారికేడ్లను తొలగించి బలవంతంగా తోసుకుని వచ్చారని పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాలు హెలిప్యాడ్ వరకు వచ్చాయని, పట్టణంలో శాంతియుతంగా ఉన్న ఇతర పార్టీల కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించి చెప్పులు, రాళ్లు విసిరారని నోటీసులో పేర్కొన్నట్టు వివరించారు. ఈ దాడుల్లో పోలీసులు కూడా గాయపడ్డారని, వారి విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. పొగాకు బోర్డు కార్యాలయంలోకి కూడా కార్యకర్తలు చొరబడి బేళ్లను తొక్కి ఆస్తినష్టం చేశారని ఆరోపించారు. జరిగిన ఘటనలకు బాధ్యత వహించాల్సిన స్థాయిలో ఉన్నందున, మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యేను నోటీసు ద్వారా కోరినట్లు సీఐ వివరించారు.

**అరెస్టుల పర్వం**

మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి అరెస్టుల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, శనివారం మరో 15 మందిని అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 24కు చేరింది. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న తీరుకు పొంతన లేదని ఆమె విమర్శించారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, వాటి గురించి ప్రశ్నిస్తే నాలుక మందమని అనుకోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రోజా ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు గారిని సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రతి విద్యార్థి తల్లికి 'తల్లికి వందనం' పథకం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పుడు అడ్డగోలు షరతులు విధిస్తూ కొందరికే ఈ పథకాన్ని పరిమితం చేశారు. తల్లులను మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ?" అంటూ రోజా నిలదీశారు.ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో పథకాన్ని నీరుగార్చడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆమె ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు షరతులతో వాటికి కోతలు విధిస్తున్నారనేది వాస్తవం కాదా? అని ఆమె ప్రశ్నించారు.ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం విషయంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులను పూర్తిగా అనర్హులుగా చేయడం దారుణమని రోజా అన్నారు. "గతంలో జగనన్న హయాంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లికి 'అమ్మ ఒడి' పథకం ద్వారా లబ్ధి చేకూర్చాం. అ వివరాలు ప్రభుత్వం దగ్గర అధికారికంగా ఉన్నాయి. కానీ, ఇప్పుడు పథకాన్ని ఎగ్గొట్టే కుట్రతో యూడైస్ ప్లస్ (%ఖణ×ూజు ాశ్రీబం%) నుంచి కేవీ సంస్థలను కట్ చేసినట్టు తెలుస్తోంది. దీనివల్ల తాము తల్లికి వందనం పథకానికి దూరమవుతున్నామని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు" అని రోజా తెలిపారు.పేరుకు అందరికీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతూ, మరోవైపు ఇలా లబ్ధిదారులను తగ్గించడం ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ఇలాంటి చర్యల వల్ల కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఇంకెన్ని కోతలు విధిస్తుందోననే ఆందోళన ప్రజల్లో ఉందని రోజా వ్యాఖ్యానించారు. "అందుకే జగన్ అంటే నమ్మకం, బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఈ మేరకు రోజా ట్వీట్ చేశారు.

## రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

- మొదటి పేజీ తరువాయి

హింసను సృష్టించడానికి మీరు పంపిన ఆ 40 మంది చేసిన దుశ్చర్యలపైన.. అక్కడున్న 40 వేల మంది ప్రజలు, రైతులు ప్రతిస్పందించి ఉంటే ఏం జరిగి ఉండేది?. రైతుల సమస్యలపై గొంతెత్తితే దాన్ని డైవర్ట్ చేయడానికి మీరు ఇలా చేయించడం దుర్మార్గం కాదా?.. పైగా ఉల్టా రాళ్ల మీవాళ్లు విసిరితే, మీరు ఉసిగొల్పిన మీ కార్యకర్తలు గొడవలు చేసే ప్రయత్నం చేస్తే, అన్యాయంగా రైతులపై, ప్రజలపై కేసులు పెడతారా?. ఆ కార్యక్రమానికి వచ్చిన రైతులను, ప్రజలను రౌడీలుగా అభివర్ణించడం మీ దిగజారుడుతనం కాదా చంద్రబాబు గారూ?. రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్టుగా%ా%, రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది" అని వైయస్ జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.

## విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు.పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని నిర్వహించడానికి అపారమైన నైపుణ్యం, పరిణతి, అనుభవం అవసరమని కేఏ పాల్ అన్నారు. 37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు.

విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

### వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే

# ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

తల్లికి వందనం పథకంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.'తల్లికి వందనం' పథకం కింద కేటాయించిన నిధులలో రూ.2 వేలు నారా లోకేశ్ జేబుల్లోకి వెళ్లాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మంత్రి సవిత ఘాటుగా స్పందించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని, కానీ ప్రజలు ఇప్పటికే వారిని పక్కనపెట్టారని, ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు.

**'తల్లికి వందనం'తో తల్లుల ఖాతాల్లోకి నేరుగా నిధులు**

ఎన్డీయే ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని సవిత తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.8,745 కోట్లు జమ చేశామని, దీంతో తల్లిదండ్రులు, పిల్లలు సంతోషంగా ఉన్నారని వివరించారు.

ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇస్తుండగా, అందులో రూ.2 వేలు పాఠశాల అభివృద్ధికి, మిగిలిన రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. "ఇంట్లో ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, ఐదుగురుంటే రూ.65 వేలు అందజేశాం. ఒక కుటుంబంలోని ముగ్గురు ఆడబిడ్డలకు ఈ పథకం అందడంతో వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు" అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ కూడా ఈ పథకాన్ని అమలు చేయడం గొప్ప విషయమని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల కృషి ఎనలేనిదని ప్రశంసించారు.

గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒకరికే పరిమితం చేసిందని మంత్రి సవిత ఆరోపించారు. "జగన్ గారు ఎన్నికల ముందు 'నా చెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామ' అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. 2022-23లో కేవలం 42 లక్షల 61 వేల మందికే రూ.5,500 కోట్లు ఇచ్చారు. మేము అదనంగా దాదాపు 25 లక్షల మందికి లబ్ధి చేకూర్చాం" అని సవిత వివరించారు.

# ఫోర్ వీలర్ల రాకపోకలు బంద్

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 14:**
మండలంలోని సూర్యారావుపేట వంతెన పై ఫోర్ వీలర్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పెన్ పవర్ దినపత్రికలలో"శిథిలావస్థలో సూర్యారావుపేట వంతెన" అనే కథనం ప్రచురితమైన సంగతి పాఠకులకు విధితమే. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు సత్వరమే స్పందించారు. ముందుగా ఆర్ అండ్ బి ఏ ఈ వెంకటరమణ పరిశీలించి మరమ్మత్తులకు ఎస్టిమేట్లు వేసి ఉన్నతాధికారులకు నివేదించారు. అలాగే పంచాయతీ అధికారులు స్పందించి ఈ రహదారిపై



భారీ వాహనాలు వెళితే ప్రమాదమని గుర్తించారు. ఈ మేరకు నాలుగు చక్రాల వాహనాలు వంతెన పై నిరోధానికి అవరోధాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం వంతెనకు ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్(సిసి) స్తంభాలను రోడ్డు మధ్యలో నిర్మించారు. అలాగే సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ఈ ఏర్పాట్లతో బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు గ్రామంలోకి రావాలంటే తాతపూడి మీదుగా తిరిగి రావాల్సి ఉంటుందని, ఈ వంతెన సూర్యారావుపేట గ్రామస్తులకు ఎంతో ముఖ్యమైనదని వారు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు త్వరితగతిన స్పందించి వంతెనకు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు


# ఏపీ ఫైబర్ సేవలు అంతరాయం

## చింతిస్తున్న వినియోగదారులు...

- ఏపీ ఫైబర్ నెట్ సేవలు అస్తవ్యస్తం..
- తరచూ సిగ్నల్, సాంకేతిక సమస్యలు.
- ఫైబర్ సేవలు నెలలో సగం రోజులే.
- సిబ్బంది పనితీరుతో వినియోగదారులు నిరుత్సాహం.
- అధికారుల పర్యవేక్షణ లోపం,ప్రభుత్వం నిర్లక్ష్యమా..




**దేవీపట్నం, పెన్ పవర్, జూన్ 14:**
ఏపీ ఫైబర్ నెట్ సేవలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రభుత్వం ఇంటింటికి నాణ్యమైన ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నట్టు చెబుతోంది.క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఏపీ ఫైబర్ నిర్వీర్యం అయ్యింది. అయితే కూటమి ప్రభుత్వం గాడిన పెట్టే ప్రయత్నం చేస్తుందా,లేదా గత ప్రభుత్వం లాగే గాలికి వదిలేస్తుందా అనే ఆలోచన వినియోగదారులకు కలుగుతుంది.వివరాలలోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం సుమారు 500 కనెక్షన్లు ఏపీ ఫైబర్ కి ఉన్నట్లు తెలుస్తుంది.ఇందులోనే గృహాలకు,సచివాలయాలకు, పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి రకరకాల కనెక్షన్లు ఉన్నాయి. నెలలో సగం రోజులు పైగా ఏపీ ఫైబర్ సేవలు పూర్తిగా నిలిచిపోతున్నాయి.నిరంత సేవలు అందించడంలో ఏపీ ఫైబర్ నెట్ పూర్తిగా విఫలమవుతుంది.ప్రతి నెల వినియోగదారులు ఇంటర్నెట్ సేవలు,టెలివిజన్ సేవలు,ల్యాండ్ ఫోన్స్ సేవలు, అంటూ సుమారు 300 నుంచి 600 వరకు బిల్లులు కడుతున్నారు.నెలలో సగం రోజులు ఏపీ ఫైబర్ సేవలో అంతరాయం ఏర్పడుతుండడంతో వినియోగదారులు ఏపీ ఫైబర్ పట్ల నిరుత్సాహం చెందుతున్నారు.

**సాంకేతిక సిబ్బంది నిర్లక్ష్యం..**సేవల నిర్వహణ అంతరాయాలను సరి చేయాల్సిన సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించకుండా, వినియోగదారులకు అందుబాటులో లేకుండా, వినియోగదారులు ఫోన్ చేస్తుంటే అంతులేని సమాధానం చెబుతూ ఏపీ ఫైబర్ సేవల పట్ల కాలయాపన చేస్తున్నారు.

**తరచూ ఫైబర్ సేవలు అంతరాయం-తగ్గుతున్న ఫైబర్ కనెక్షన్లు...**దేవీపట్నం మండలంలో తరచూ ఏపీ ఫైబర్ సేవలో అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు విసుగు చెందే ఏపీ ఫైబర్ కనెక్షన్లు తీసి వేస్తూ పలు రకాల ఇంటర్నెట్ సేవల కనెక్షన్లపై మొగ్గు చూపుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏపీ ఫైబర్ సేవలను మెరుగుపరచాలని,కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని లేకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను అర్జీ రూపంలో ఇస్తామని ఏపీ ఫైబర్స్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వివరణ...**
ఏపీ ఫైబర్ సేవలో అంతరాయంలో భాగంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను వివరణ కోరగా ఏపీ ఫైబర్ సేవలో పనిచేస్తున్న క్రింద స్థాయి సిబ్బందిని మార్చడం జరుగుతుందని,వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవడం జరుగుతుందని ఆ ప్రక్రియలో భాగంగా ఏపీ ఫైబర్ సేవలలో చిన్నచిన్న అంతరాయాలు ఏర్పడుతున్నాయని, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడారు.




# పాములేరు వాగులో ఇద్దరు యువకులు గల్లంతు..

## ఎస్డిఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు..

### మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ...



**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూన్14:**
అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం పాములేరు వాగులో శనివారం మధ్యాహ్నం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. విజయవాడకు చెందిన పదిమంది స్నేహితులతో మారేడుమిల్లి విహారయాత్రకు వచ్చి పాములేరు వాగులో స్నానం చేస్తుండగా సాదీష్(23),రవితేజ(30) గల్లంతు





అయ్యారని మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ తెలిపారు.తోటి స్నేహితులు వారిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలం అయ్యారని పేర్కొన్నారు.ఎస్డిఆర్ఎఫ్ బృందాలు,సహకారంతో మారేడుమిల్లి పోలీసులు,గాలింపు చర్యలు చేపట్టామని సీఐ అన్నారు.

# జిల్లాలో 2100 ఎకరాలలో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

## - కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 14:**
తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పొలములలో పండ్ల తోటల పెంపకం ఆసక్తి కలిగిన సన్న, చిన్నకారు రైతులకు చేయూత నివ్వడం కోసం 2025-26 ఆర్ధిక సంవత్సరంలో 2100 ఎకరములు లక్ష్యంగా నిర్ణయిచడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టుటకు జిల్లాలోని అర్హులైన సన్న కారు, చిన్న కారు రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలు, తగిన సూచనలు, సలహాలు కోసం మీ మండల పరిధిలోని హార్టికల్చర్ అధికారిని సంప్రదించాలని సూచించారు. గత ఆర్ధిక సంవత్సరం 2024-2025 లో 500 ఎకరములు లక్ష్యంగా నిర్ణయయించగా, లక్ష్యాలను మించి తూర్పు గోదావరి జిల్లాలో 643 ఎకరములలో పండ్ల తోటల పెంపక చేపట్టడమైనదన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సాహం అందించడం కొరకు మామిడి, జీడిమామిడి, ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, బత్తాయి, కొబ్బరి, సపోటా, సీతాఫలం, కోకో వంటి తదితర 26 రకాల పండ్ల తోటల పెంపకంనకు అనుమతించడం జరిగిందన్నారు. మూడు సంవత్సరముల నిర్వహణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు ఉచితంగా చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులకు కల్పించే లబ్ది కింద వివిధ రూపములలో లబ్దిదారునకు పండ్ల రకములను బట్టి ఒక ఎకరానికి 3 సంవత్సరాలకు రూ.68,103 నుండి రూ.2,51,226 వరకు లబ్ది చేకూరే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. జూన్ 25వ తేది లోపు రైతులు తమ దరఖాస్తులను ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లేదా గ్రామ పంచాయితీ కార్యదర్శి లేదా మండల పరిషత్ కార్యాలయము నందు అందజేయాలన్నారు. అర్హులైన లబ్దిదారులు అందరు దరఖాస్తు చేసుకొని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా చేపడుతున్న పండ్ల తోటల పెంపకంని రైతులు సద్వినియోగం చేసుకోనవలసినదిగా డ్వామా పిడి ఎమ్.నాగమల్లేశ్వరరావు తెలియ చేశారు.

# ఎక్కడ వైద్య అవసరం ఉంటే అక్కడ ఉండే వైద్య సేవ

## ఏరువాడ గ్రామంలో వైద్య శిబిరం డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి






**చింతూరు, పెన్ పవర్, జూన్ 14:**
ఎక్కడ వైద్య అవసరం ఉంటే అక్కడ ఉండే వైద్య సేవలే నిజమైన ఆరోగ్య వ్యవస్థకు పునాది అనే నినాదంతో ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు తీసుకొని తులసిపాక వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి. చింతూరు మండలంలోని తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామమైన తులసిపాక నుండి సుమారు 15 కిలోమీటర్ దూరంలో ఉన్న 7 కొండలు దాటి ఉన్న ఏరువాడ గ్రామం లో వైద్య శిబిరం శుక్ర, శనివారం రెండు రోజులు నిర్వహించారు. భయంకరమైన అటవీ ప్రాంతంలో కొంత దూరం ట్రాక్టర్ పై వెళ్లి కొంత దూరం కాలినడక పై వ్యయ ప్రయాసలకు కోర్చి ఏరువాడ గ్రామ చేరుకొని వైద్య సేవలు అందించారు. అక్కడ ఉన్న 25 కుటుంబాలకు ప్రతి వ్యక్తికి వైద్య సేవలు అందించారు. ప్రతి ఇంటికి మలేరియా నివారణకు ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులపై జాగ్రత్తలు చెప్పారు. పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు శుభ్రతపై విద్యా మార్గదర్శనం చేశారు. 25 కుటుంబాల్లో వంద మందికి మలేరియా జ్వరాలు అంటువ్యాధులకు చికిత్సలు చేసి, మందులు పంపిణీ చేశారు. దాతలు సహకారంతో కొండరెడ్లకు



దుస్తులు, బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఏరువాడలో జరిగిన ఆరు పెళ్లిళ్లకు ముఖ్య అతిథులుగా, చుట్టాలుగా, డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, వైద్య సిబ్బంది ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గంగరాజు సూపర్వైజర్, అంజిబాబు హెల్త్ అసిస్టెంట్, నరేష్ ఫార్మాసిస్ట్, ధర్మా హెల్త్ అసిస్టెంట్, శివుడు (ఎన్ ఎన్ ఓ), సుశీల ఆశా వర్కర్, రాములమ్మ ఆశా వర్కర్, జ్యోతి అంగన్వాడీ టీచర్, సురేష్ ఫీడర్ (ఈ యం టీ) తదితరులు పాల్గొన్నారు.

## మురళీ రాజుని కలిసిన ఒమ్మంగి గ్రామ వైసిపీ నాయకులు





ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 14:
నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజుని ధర్మవరంలోని వారి నివాసంలో ఒమ్మంగి గ్రామ వైసిపీ నాయకులు గంటా గంగ బాబు , ముమ్మిడి వీరబాబు , తోలేటి శేఖర్ , దార్లంక వెంకన్న బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో పరిస్థితులపై వారిని మురళీ రాజు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్తిన వీరబాబు , గంట చిట్టిబాబు , గంటా బుజ్జి , సుంకర తమ్మారావు , దార నూకరాజు , శైలు నాగేశ్వరావు , అజ్జంపూడి రాజబాబు , రామిశెట్టి దొరబాబు , తోలేటి దివాణం , రాయుడు సునీల్ , ఓరుగంటి వెంకన్న బాబు , దేశెట్టి దుర్గ బాబు, తేటకాయల శ్రీను, ఉలిశెట్టి బుజ్జి మరియు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది

### కొత్తపేట బిజెపి కన్వీనర్. అయినవిల్లి సత్తిబాబు గౌడ్

ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 14



తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాదని భారతీయ జనతా పార్టీ కొత్తపేట నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తి బాబు గౌడ్ అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలో తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి తల్లులు ఖాతాలో డబ్బులు జమ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పథకం వల్ల ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి చదువు కోసం ఎక్కడ ఆర్థిక ఇబ్బందులు లేకుండా భవిష్యత్తుకు మంచి ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని ప్రతిపక్ష నాయకులు ఇప్పటికైనా అవాస్తవాలు మానుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## మిస్సింగ్ కేసు ఛేదించిన ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మి కాంతం..

- కేసు నమోదు అయిన 12 గంటల్లోపే యువతి తల్లిదండ్రులకు అప్పగింత
- ఎస్సై లక్ష్మి కాంతంకు సర్వత్రా అభినందనలు

ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 14 :
ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ధర్మవరం గ్రామానికి చెందిన నిస్సి గోల్డ్ అనే 15 సంవత్సరాలు వయస్సు గల అమ్మాయి కనిపించకుండా పోయినట్లు వచ్చిన ఫిర్యాదు పై



ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ లో నిన్న అనగా 13వ తేదీ రాత్రి 10 గంటలకు కేసు నమోదు చేసి, ప్రత్తిపాడు సిఐ సూరి అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మి కాంతం మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, అమ్మాయిని అత్యంత చాకచక్యంగా కేసు నమోదు అయిన 12 గంటల లోపు ట్రేస్ చేసి, వారి తల్లిదండ్రులు అప్పగించడం జరిగిందని ఎస్సై లక్ష్మి కాంతం తెలిపారు. పై మిస్సింగ్ అమ్మాయిని ట్రేస్ చేసి, వారి తల్లిదండ్రులకు అప్పగించడంలో కృషి చేసిన ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మి కాంతంని మరియు వారి సిబ్బందినీ యువతి తల్లి దండ్రులు, ఉన్నతాధికారులు అభినందించారు.

# మనిషి జీవన విధానానికి యోగ ఎంతో అవసరం





### ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్

ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 14
యోగాంధ్ర ట్రైల్ రన్ కార్యాక్రమములో శనివారం ఉదయం 6.00లకు బొబ్బర్లంక గ్రామ సర్పంచ్ నరాల శెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వి.రామారావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ బొబ్బర్లంక గ్రామ సచివాలయము సందర్శించి యోగాంధ్ర ట్రైల్ రన్ యోగాంధ్ర ఔత్సాహికులతో నిర్వహించారు. ఇదే విధంగా అన్ని గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన వేదికలలో యోగాంధ్ర ట్రైల్ రన్ కార్యక్రమము మండల స్థాయి పర్యవేక్షణాధికారులతో నిర్వహించడమైనదిఅన్నారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో బి కె ఎస్ ఎస్ వెంకటరమన్ మాట్లాడుతూ మనిషి జీవన విధానానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని, మనిషి జీవన విధానంలో పెరుగుతున్న ఒత్తిడి, ఎదుర్కోవాలంటే ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఒత్తిడి నుండి మనిషి ఉపశమనం పొందవచ్చని అన్నారు. ఈ ట్రైల్ రన్ కార్యక్రమములో మండల పరిషత్ సిబ్బంది, అందరు పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొనడమైనది.

## గిట్టుబాటు ధర కల్పించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి - రవి




టీ నరసాపురం, పెన్ పవర్, జూన్ 14:
రైతు పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి ఏ రవి సిపిఎం జిల్లా కార్యదర్శి టీ నర్సాపురం సిపిఎం మండల కమిటీ సమావేశం అనుమోలు మురళి అధ్యక్షతన ఏఎస్ఆర్ పార్టీ కార్యదర్శి మడకం సుధారాణి పత్రికలకు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రవి పత్రికలు ఉద్దేశించి మాట్లాడుతూ రైతాంగం పండించిన పొగాకును పొగాకు కొనుగోలు కేంద్రాలు త్రిప్పి పంపడంతో సరిపోతుందని కొనుగోలు చేయకుండా సిండికేట్‌గా రైతులకు నష్టం చేకూర్చే విధంగా కొనుగోలు కేంద్రాల్లో దళార్లు వ్యవహరిస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని పొగాకు రైతు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుడెల్లి వెంకట్రావు, పార్టీ మండల కమిటీ సభ్యులు మడకం కుమారి,బరగడ కుమారి, ముంద్రు శిరీష, మండల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా నిరంతర సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



సీతానగరం, పెన్ పవర్, జూన్ 14:
యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సీతానగరం మండలం తాసిల్దార్ అంకం శ్రీనివాస్ పేర్కొన్నారు, మండలంలో పలు గ్రామ సచివాలయంలో ఎంపీడీవో యం భారతి తాసిల్దార్ సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూయోగ సాధన ద్వారా శరీరానికే కాకుండా, మనస్సుకు కూడా ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన ఎంతో ముఖ్యమన్నారు. నిత్యం యోగా సాధనతో అనేక రకాలైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చుని తెలిపారు.ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలురెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## మండలములో సచివాలయాల పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం



వై రామవరం, పెన్ పవర్, జూన్ 14 :
మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాసనాలను నిర్వహించడం జరిగిందని సచివాలయ సిబ్బంది తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు మండలంలోని ప్రతి సచివాలయం పరిధిలో యోగాసనాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని తెలియజేయడం జరిగిందని సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధి హామీ కూలీలతో యోగాసనాలు వేయించడం జరిగిందని తెలిపారు.




## పేదల వైద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

### బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు

రావులపాలెం పెన్ పవర్ 14
వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రవైట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల డాక్టర్ లాంటివారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.శనివారం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. లబ్ధి పొందిన వారి వివరాలు : 1. పల్లి పెద్దింట్లమ్మ అంకంపాలెం 37546 /–, 2. బాలం రాజగోపాలం నార్కెడిమిల్లి 70918 /–, 3. మజ్జి రిషి ఈశ్వర్ రోహిత్ రాజవరం 34500 /–, 4. మేర్ల వెంకటలక్ష్మి ర్యాలి 23920 /–, 5. వాకలపూడి సూరిబాబు వద్దిపర్రు 66836 /–, 6. కాసాని మంగ వెలిచేరు 62910 /–, 7. నామాల ఏడుకొండలు దేవరపల్లి 71026 /–, 8. వెదురాడ లోకేష్ గోపాలపురం 40000 /–, 9. పత్తి ఆదినారాయణ గోపాలపురం 38330 /–, 10. కన్నా నాని గోపాలపురం 35000 /–, 11. అధికారి సుబ్బలక్ష్మి



గోపాలపురం 42200 /–, 12. జవ్వాది గోవిందరాజు పొడగట్లపల్లి 38432 /–, 13. కోట శ్రీలలిత రాగం మంజరి రావులపాలెం 40786 /–, 14. నల్లమిల్లి వెంకట రెడ్డి రావులపాలెం 31843 /–, 15. వేమన హరిబాబు రావులపాలెం 569870 /–, 16. ముల్ల సత్యనారాయణ రావులపాలెం 272089 /–, 17. తోట రామారావు ఊబలంక 45000 /–, 18. గుత్తుల పద్మావతి వెదిరేశ్వరం 42193 /–, 19. దొమ్మేటి నాగేశ్వరరావు బిల్లకూరు 35000 /–, 20. కముజు అరుణ్ బిల్లకూరు 20524 /–, 21. గుబ్బల సత్యనారాయణ ఖండ్రిగ 110668 /–, 22. ఉప్పు పల్లవి ఖండ్రిగ 18460 /–, 23. చోడపనీడి సీతాదేవి కొత్తపేట 26414 /–, 24. కాసర నాగన్న కొత్తపేట 33264 /–, 25. నల్లా వెంకట రామకృష్ణ మందపల్లి 153930 /–, 26. చిట్టూరి రాధాకృష్ణ మోడేకుర్రు 45786 /– 27. గొలకోటి కాశింది వినయ్ మోడెకూరు 250000 /–, 28. కొలుకుల కృష్ణ మూలస్థానం 201234 /–, 29. గణేసుల నాగబాబు నర్సిపూడి 45786 /–



30. వక్కపట్ల సూర్యకాంతం పినపళ్ల 40350 /–, 31. సబ్బితి జ్యోతి సంధిపూడి 37897 /–, 32. కళా సాయిబాబు సూర్యారావుపేట 68987 /– నేటి దఫాలో మొత్తం 26,51,699 /– రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేసినట్టు సత్యానందరావు తెలిపారు.చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బెల్ట్ షాపులపై దాడి 12 విస్కీ బాటిల్స్ స్వాధీనం...

### దేవీపట్నం ఎస్సై షరీఫ్..

దేవీపట్నం,పెన్ పవర్,జూన్14:
దేవీపట్నం మండలంలో పెద్ద భీంపల్లి గ్రామంలో ఎస్సై షరీఫ్ బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు.ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ....బెల్ట్ షాపులపై దాడులు





నిర్వహించగా పెద్ద భీంపల్లి గ్రామంలో 12 క్వార్టర్ విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.దేవీపట్నం మండలంలో నాటు సారా తయారుచేసిన,అమ్మిన,బెల్ట్ షాపులు నిర్వహించిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మంచినీటి బోరు

## జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సింగ పేట గ్రామంలో...




**చింతూరు, పెన్ పవర్, జూన్ 14:**
మండలంలోని ముకునూరు గ్రామపంచాయతీ పరిధిలో నర్సింగ పేట గ్రామంలో జెకె సీటి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ త్రాగునీటి బోరును ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. వేసవికాలం త్రాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో ఈ విషయాన్ని జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ కు తమ గ్రామంలో తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని విన్నవించారు. దానికి స్పందిస్తూ జమాల్ ఖాన్ వెంటనే రిగ్గును తెప్పించి డ్రిల్లింగ్ చేయించి అనంతరం బోర్ హ్యాండిల్ ను ఏర్పాటు చేశారు. అడిగిన వెంటనే తమ త్రాగునీటి సమస్యను పరిష్కరించిన జమాల్ ఖాన్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సన్నాసిరావు, ఉప సర్పంచ్ దుర్గ, మాజీ టిడిపి మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, వార్త రిపోర్టర్ జానీ, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, గ్రామస్తులు రవ్వ భీమయ్య, బీరబోయిన సత్యనారాయణ, సోడే గంగయ్య పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## - జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్


**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 14:**
ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేయడంతో శనివారం జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, జగ్గంపేట ఎమ్మెల్యే



జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ చిత్రపటాలకు గ్రామంలోని మహిళలంతా పాలాభిషేకం చేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నగదు జమ చేయడం ఆనందంగా ఉందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దూసుకుపోతుంటే ప్రతిపక్ష పార్టీ చూసి ఓర్వలేకపోతుందన్నారు. జగ్గంపేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని సురేష్ పేర్కొన్నారు.

## తిరుమల పాదయాత్ర చేస్తున్న సీతారామ శర్మకు

# ఆతిథ్యం ఇచ్చిన నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 14:**
తిరుమలకు పాదయాత్ర చేస్తున్న అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చిక్కుడుపాలెం గ్రామానికి చెందిన సీతారామ శర్మకు శనివారం జగ్గంపేటలో భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆతిథ్యం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సీతారామ శర్మ ఒక మంచి దృఢ సంకల్పంతో హిందూ ధర్మం కోసం ధర్మ రక్షణ కోసం ఆ ఊరిలో పాండవ నది దగ్గరలో భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా సుమారుగా 80 దేవాలయాలు నిర్మించాలని సంకల్పంతో ప్రారంభించి భూగర్భ శివాలయం నిర్మించి మిగతా దేవాలయాలు త్వరగా పూర్తవ్వాలని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మొక్కుకుని కాలినడకన తీర్థయాత్ర చేస్తూ తిరుపతి బయలుదేరారన్నారు. ఈ సందర్భంగా శర్మను సత్కరించి వారు ఉండడానికి వసతి, భోజనం వసతి ఏర్పాటు చేసి ఆ పుణ్యక్షేత్రం వివరాలను నాగేంద్ర చౌదరి అడిగి తెలుసుకున్నారు. హిందూ ధర్మం కోసం గో సంరక్షణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.

# యోగాంధ్రలో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 14:**
రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాలలో శనివారం జరిగిన యోగాంధ్ర కార్యక్రమానికి జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు తెలిపారు. ఈసందర్భంగా వివిధ యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి.గోపాలకృష్ణ, పి.పద్మశేఖర్, ఆర్.శ్రీను, 29మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# మండల వ్యాప్తంగా యోగా మాక్ డ్రిల్ నిర్వహణ

**కాజులూరు, పెన్ పవర్,జూన్ 14:**
జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాజులూరు మండలంలో శనివారం ఎంపీడీవో జె.రాంబాబు ఆధ్వర్యంలో యోగా మాక్ ట్రైల్ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఈ డ్రిల్ విజయవంతంగా సాగింది. కాజులూరు,శలపాక,తణుకువాడ, గొల్లపాలెం,తనుమళ్ళ,పెనుమళ్ళ, దుగ్గుదుర్రు, శీల,నామవానిపాలెం, చేదువాడ, మంజేరు, ఒంటితాడి, అయితపూడి, కుయ్యేరు,ఉప్పుమిల్లి, పల్లిపాలెం, తిప్పరాజుపాలెం,



బంధన పూడి తర్లంపూడి,జగన్నాథగిరి,ఒంటి తాడి,తదితర గ్రామాల్లో స్థానిక సర్పంచుల నేతృత్వంలో గ్రామస్తులు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే. రాంబాబు,ఏపీవో వెంకటలక్ష్మి ,ఏపీవో కె.సురేష్,ఏవో పద్మలత,రాం విలాస్, రమేష్,టీడీపీ సీనియర్ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి,కోట తాతబ్బాయి, రాంబాబు,సర్పంచులు పోతుల గనిరాజు, నరాల సుబ్బరాజు,పోతురాజు ప్రసన్న మౌనిక,వనుం సూర్యావతి,పెట్టా వీర



నాయుడు,దేగల తిరుమల వేణి, దండంగి సరోజ,కోమలి వెంకట రమణ, గంజాదేవి, భూపతిరాజు వెంకట సూర్య నారాయణ రాజు,గుబ్బల మౌనిక,పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్,వడ్డపాటి భాస్కర రావు,సీహెచ్ పార్వతి,పెంకే సత్యనారాయణ, కార్యదర్శులు దంగేటి ప్రతాప్,కె రవి ప్రసాద్ ,పెద్దిరెడ్డి రవి, కే సూరిబాబు,ఎం శ్రీనివాస్ ,కె.ఈశ్వరి, కె.అనంతలక్ష్మి, ప్రకాశ్,హేమాదేవి, మహాలక్ష్మి,రాజ్ కుమార్,జహంగీర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వీరబాబు,సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు,గ్రామస్థులు,పెద్దఎత్తున పాల్గొని యోగా ప్రాముఖ్యతను ప్రతిపాదించారు.

## బిళ్ళకుర్రులో ఘనంగా

# అంతర్జాతీయ యోగా దినోత్సవం






**కొత్తపేట, పెన్ పవర్, జూన్14**
అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జూన్ 21వ తారీకున విశాఖపట్నంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా కొత్తపేట గ్రామాలలో కూడా యోగ పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యపరిచి యోగ యొక్క అవస్యకతను ప్రజలలో పెంపొందించుటకు ప్రతి మండలం, గ్రామాలలోని అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిళ్ళకుర్రు గ్రామ పంచాయతీ శివారు గ్రామాలైన నిల్లివారిపేట ,బిళ్ళకుర్రు మెయిన్ విలేజ్, తరిట్ల వారి పేట పలు గ్రామాలలో శనివారం అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి, ఎంపీటీసీ 1 చిత్రపు ఆనందబాబు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు ,రెవిన్యూ అధికారులు ఏసు, ఫీల్డ్ అసిస్టెంట్ శేషారావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగా కున్న ప్రాముఖ్యతను వివరిస్తూ యోగా వలన ఉపయోగాలు మనిషి మానసిక అభివృద్ధి, ఏ విధంగా ఉంటుందో వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ శేష రావు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అందరిచేత వివిధ భంగిమలలో యోగా నిర్వహిస్తూ ఏ పద్ధతిలో, ఏభంగిమలో శరీరానికి ఏ విధమైన ఉపయోగం ఉంటుందో తెలియజేస్తూ ప్రతి వ్యక్తి రోజులో ఏదో ఒక టైం లో యోగాను చేసి మానసిక రుగ్మతల నుండి బయటపడి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు అని వారందరి చేత యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, రెవిన్యూ అధికారులు, ఉపాధి హామీ కూలీలు,సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్, సచివాలయం సిబ్బంది,విద్యార్థులు, స్థానికులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# టీడీపీ నేత సలాది సాయిబాబుకు మాతృవియోగం

**కాజులూరు, పెన్ పవర్,జూన్ 14 :**
తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, కాజులూరు మండలం బంధనపూడి క్లస్టర్ ఇన్చార్జి సలాది సాయిబాబు మాతృవియోగాన్ని ఎదుర్కొన్నారు. మండల పరిధిలోని బంధనపూడి గ్రామానికి చెందిన ఆయన తల్లి గంగాదేవి (65) శనివారం కన్నుమూశారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ఓదార్పు తెలిపేందుకు బంధువులు, స్థానికులు, పార్టీ నేతలు పెద్దఎత్తున హాజరయ్యారు.కూటమి నేతలు డా. చుండ్రు వీర్రాజు చౌదరి, డాక్టర్ దేగల నాగేంద్ర,అంగర కృష్ణ,టీడీపీ మండల అధ్యక్షుడు డాక్టర్ బాబు,పెంకే అప్పారావు, కోట తాత బ్బాయి, గొల్లపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను తదితరులు సానుభూతి తెలియజేశారు.గంగాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నేతలు, గ్రామస్తులు ప్రార్థించారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**సీతానగరం, పెన్ పవర్, జూన్ 14:**
సీతానగరం మండలంలోని మునికూడలి గ్రామ పంచాయతీ పరిధిలోని మునికూడలి ర్యాంపు నుండి శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ప్రత్యేక అధికారులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇసుక ట్రాక్టర్ స్వాధీనం చేసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు, అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని అనుమతులు లేకుండా ఇసుక త్రవ్వకాలు చేపట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఇంటర్ ఫస్టియర్ ప్రవేశానికి రెండవ విడత కౌన్సెలింగ్‌కి ఏర్పాటు..

## జూన్ 17న రెండవ విడత కౌన్సిలింగ్ ప్రారంభం..

## డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య..

**దేవీపట్నం/రంపచోడవరం, పెన్ పవర్, జూన్14:**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏజెన్సీ పరిధిలో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశానికి ఈ నెల 17వ తేదీన రెండవ విడత కౌన్సిలింగ్ జరుగుతుందని ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రంపచోడవరం,చింతూరు డివిజన్ లో ఉన్న 8 ఏపీ గిరిజన సంక్షేమ కళాశాలలో బాలురులకు 147,బాలికలకు 54,సీట్లు ఖాళీగా ఉన్నాయని డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు.రంపచోడవరం లో బాలికల కళాశాలలో విద్యార్థినీయులకు,బాలుర కళాశాలలో విద్యార్థులుకు కౌన్సిలింగ్ జరుగుతుందని అన్నారు.విద్యార్థులు కౌన్సిలింగ్ కి వచ్చే ముందు తప్పనిసరిగా తమ వద్దనున్న జిరాక్స్ కాపీలు,స్కూలుకు సంబంధించిన సర్టిఫికెట్స్ తీసుకురావాలని కోరారు.



# ఆదిత్య ప్రిన్సిపాల్ లక్ష్మీసరోజకు రెడ్ క్రాస్ అవార్డు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 14:**
ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ కు రెడ్ క్రాస్ అవార్డు లభించింది. ఈ మేరకు పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో జరిగిన రెడ్ క్రాస్ అవార్డుల ప్రధానంలో ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ కు జిల్లా కలెక్టర్ నాగరాణి అవార్డును బహుకరించారు. కళాశాల స్థాయి నుండి విద్యార్థులకు సేవ భావం అలవాటు చేయడంలో ప్రిన్సిపాల్ ముందున్నారు.




అంతేకాకుండా రక్తదానం చేయడం అతి ముఖ్యమైనదిగా ఆమె గుర్తించారు. దీంతో తాడేపల్లిగూడెం ఆదిత్య కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులను రక్తదానం చేయడానికి లక్ష్మీ సరోజ ప్రోత్సహిస్తూ వస్తున్నారు. మూడు సంవత్సరాలుగా జిల్లాలోని విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదానంలో తాడేపల్లిగూడెం ఆదిత్య కళాశాల ముందుంది. ప్రిన్సిపాల్ రక్తదానం విషయంలో అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుండడాన్ని రెడ్ క్రాస్ సొసైటీ గుర్తించింది. దీంతో ఆ సొసైటీ ప్రిన్సిపాల్ సేవా భావాన్ని గుర్తించి బెస్ట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ అవార్డును ప్రకటించి అందజేశారు. ఈ బెస్ట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ అవార్డు అందుకోవడం మొదటిసారి కాదని మూడోసారి అని ప్రిన్సిపల్ సరోజ తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం అలవాటు చేయడం తన బాధ్యత అని ప్రిన్సిపల్ సరోజ తెలిపారు.

# సమాజ సేవ జీవితంలో యజ్ఞం లాంటిది

## కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం

**కాకినాడ, పెన్ పవర్ జూన్ 14 :**
నిరుపేదలకు, వృద్ధులకు సమాజంలో సేవలు చేయడం యజ్ఞం వంటిదని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం తెలిపారు.కాకినాడ శివారు రామేశ్వరంలో ప్రముఖ అడ్వకేట్ గునిపే బాలాజీ చైర్మన్ గా, గునిపే హేమలత ఆర్గనేజింగ్ ట్రస్టి గా " బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ "జన్మదిన వేడుక సందర్భంగా సంస్థ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రముఖ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గునిపే విజయ సత్యానంద్ ఆధ్వర్యంలో రెవరెండ్ గునిపె విజయ్ రాజు, స్థానిక పాస్టర్ లు పాల్గొని ట్రస్ట్ ను ప్రారంభించి సేవలు వృద్ధి చేయాలన్నారు.రాబోయే ఏడాదికి చేసే సేవ కార్యక్రమం కు గాను 10 వేలుఅందిస్తున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ ప్రసాద్ 5వేలు, వైసీపీ నాయకులు రాయుడు ఆనంద్ 3వేలు, విజయ్ దర్పణ డెంటల్ వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్ 2వేలు, విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమం స్థానిక నాయకులు డాక్టర్ బి అజయ్ కుమార్, పి రాజీ కాకినాడ రూరల్ పెద్దాపురం సాంఘిక సంక్షేమ శాఖ వెల్ఫేర్ ఆఫీసర్ మేకల సత్యనందం, జనసేన నాయకులు పాండ్రంకి రాజు, వడ్డి శ్రీనివాస్,కొల్లాబత్తుల శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డిఆర్ఓ



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 14 :**
కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు.. రెవెన్యూ అధికారులతో కలిసి ప్రారంభించారు. కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 450 మంది రెవెన్యూ ఉద్యోగులు వారి కుటుంబీకులు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలకు ప్రతిపాదించారు.ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో అత్యంత కీలక పాత్ర పోషించే రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు. నిత్యం సమయం లేకుండా ఉద్యోగ పరమైన బాధ్యతలను



నిర్వర్తిస్తున్నప్పటికి వ్యక్తిగత ఆరోగ్యాన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకూడదన్నారు.ఆరోగ్యపరంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే మరింత సమర్థవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల అవసరాను దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసిన కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారిని, డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులను ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి డీబీఐ చైనులు, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది కెవిస్వి.సుబ్బారావు, కృష్ణ, దుర్గాప్రసాద్ , రమణ మూర్తి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలికలకు “యోగ శిక్షణ”

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 14 :**
జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం స్థానిక కల్పనా సెంటర్ వద్ద గల మహర్షి సాంబమూర్తి దివ్యాంగుల బాలికల ఆశ్రమ పాఠశాల



నందు దివ్యాంగ బాలికలకు ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ యోగ విద్య పీఠం రాష్ట్ర అధ్యక్షులు, యోగాచార్య చిట్టూరి చిట్టిబాబుచే ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది, సాంబమూర్తి ఆశ్రమ పాఠశాల చైర్మన్ జవహర్ ఆలీ విచ్చేసి ఉచిత యోగ శిక్షణ తరగతులు



ప్రారంభించారు. యోగతో మాత్రమే ప్రపంచాన్ని ఏకం చేయవచ్చని, విద్యార్థి దశ నుండి యోగాభ్యాసాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలని దివ్యాంగ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు.అనంతరం యోగాచార్య చిట్టిబాబు యోగ శిక్షకురాలు కల్పనతో కలసి దివ్యాంగ బాలికలకు ప్రత్యేక యోగ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా యోగాచార్య మాట్లాడుతూ యోగ ద్వారా అంతరంగిక పరిశుద్ధత, స్వస్థత, మనోబలం, ఆత్మవిశ్వాసం, సద్భావన, స్వీయ అవగాహన, చైతన్యంతో కూడిన జీవనం సాధ్యమవుతాయన్నారు.ఉచిత యోగ శిబిరాల్లో భాగంగా వారానికి ఒకరోజు హాస్టల్ నందు ఉచిత యోగ శిక్షణ అందిస్తామన్నారు. ఈ యోగాభ్యాస కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, జి. పద్మ తదితర ఉపాధ్యాయులు దివ్యాంగ చిన్నారులు పాల్గొన్నారు.

## గెడ్డం ప్రసాద్ కుటుంబానికి జనసేన ఆర్థిక సహాయం

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 14:**
మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గడ ప్రసాద్ కుటుంబానికి జన సైనికులు శనివారం ఆర్థిక సహాయం చేశారు.యర్రవరం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన గెడ్డం ప్రసాద్ ఇటీవల మృతి చెందాడు.ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరపున,జనసేన మండల ప్రధాన కార్యదర్శి గంగిరెడ్ల మణికంఠ 5000రూపాయిలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో పిల్లల చదువుకు సంబంధించిన అన్ని విధాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు .ఈ కార్యక్రమంలో ఆకుల నాని , జన సైనికులు పాల్గొన్నారు.



## మత్స్యకార కుటుంబాలు

# సుఖసంతోషాలతో జీవించాలి

### గంగమ్మ తల్లికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో వనమాడి కొండబాబు





**కాకినాడ.పెన్ పవర్ జూన్ 14 :**
మత్స్యసంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.వేట విరామం అనంతరం మళ్ళీ సముద్రంలో వేటకు బయలుదేరే సమయంలో కాకినాడ ఎటిమొగ నందు కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బొట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ గణపతి, శ్రీ కాల భైరవస్వామి,శ్రీమత్స్యనారాయణ, శ్రీ గంగమ్మ తల్లి అమ్మ వార్ల ఆలయంలో మత్స్యకారులు గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. సముద్ర దేవతగా భావించే గంగమ్మ తల్లిని శాంతింపజేసి, సముద్రంలో ఎటువంటి ప్రమాదాలు కలగకుండా ఉండాలని ప్రార్థిస్తూ హెూమాలు,పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి కుంభం సమర్పించి, ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు.మత్స్య సంపద విరివిగా లభించాలి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేట ప్రారంభానికి ముందు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం మత్స్యకారుల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిదర్శనమని, సముద్రం మత్స్యకారులకు జీవనాధారం కావడంతో గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుతూ శ్రద్ధాభక్తులతో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మత్స్య కారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మత్స్య కారులు కొలిచే గంగమ్మ తల్లి కృపాకటాక్షంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, మత్స్య కార సమస్యలపై అపారమైన అవగాహన కల్గిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో మత్స్య కారులను అన్ని విధాలా ఆదుకొని వారిలో ఆత్మస్థర్యం నింపారని, ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు మత్స్యకారులకు సముద్రంలో వేట నిషేధం అమలు చేయడం ఆనవాయితీగా వస్తుందని, వేట విరామం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం తరుపున రూ. 20 వెల రూపాయలు చొప్పున అందజేసి ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దేన ని అన్నారు. రెండు నెలల వేట విరామం అనంతరం తిరిగి సముద్రంలోకి వేటకు వెళ్లే ముందు మత్స్యకారులు గంగమ్మ తల్లికి పూజలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారమని దానిలో భాగంగా కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బొట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమం మరియు అన్నదానం చేపట్టడం సంతోషకరమైన విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, అసోసియేషన్ అధ్యక్షులు సంగాని నాగేశ్వరరావు, మత్స్యకార నాయకులు బలసాడి రంగారావు, పినపోతు తాతరావు, ఉపాధ్యక్షులు మల్లాడి రాజు, పాలెపు ధర్మారావు, లంకే నూకరాజు, ప్రధాన కార్యదర్శి నాటి ధర్మారావు, కార్యదర్శిలు చెక్కా లక్ష్మణరావు, వనమాడి కోయ రాజు, పినపోతు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లు లంకాడి వీర్రాజు, కొంపెల్ల రాంబాబు, పొన్నాడ లోకేష్ వర్మ, పేమ్మాడి విశాఖ, ట్రెజరర్ చింతా పెర్రాజు, సంగాని ధర్మా రావు, తదితరులు ఉన్నారు.

### జూన్ 16 న కాకినాడలో ప్రజా ఫిర్యాదుల

## పరిష్కార వేదిక కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 14 :**
ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో జూన్ 16 వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.అర్జీదారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలే నప్పుడు, వారి యొక్క అర్జీలను మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.



## రక్తదానం చేయండి..ప్రాణాలు కాపాడండి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 14:**
ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడాలని పలువురు వక్తలు కోరారు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో భవన నిర్మాణ కార్మికుల సమాఖ్య చైర్మన్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, ప్రిన్సిపాల్ సరోజ, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్ తదితరులు మాట్లాడారు. దానం చేసిన ప్రతి రక్తపు బొట్టు



ఆపదలో ఉన్న వ్యక్తులకు ఉపయోగపడాలని వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని అన్నారు. రక్తదానం చేసిన విద్యార్థిని విద్యార్థులను వక్తలు అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 50 యూనిట్లు రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల సిబ్బంది, టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### జిజిహెచ్ ఆధ్వర్యంలో

## రక్తదానం పై అవగాహన ర్యాలీ






**కాకినాడ.పెన్ పవర్ జూన్ 14 :**
జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జిజిహెచ్ లో రక్తదాతల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జి జి హెచ్ బ్లడ్ సెంటర్ సిబ్బంది, డాక్టర్లు విద్యార్థులు నర్సింగ్ సిబ్బంది రక్తదానం యొక్క రక్తదానం పై అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో జిజిహెచ్ సూపరింటెండెంట్ వై లావణ్య కుమారి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస న్ జిల్లా ఎయిడ్స్ కంట్రోలింగ్ ఆఫీసర్ డాక్టర్ రోనంకి రమేష్ డిప్యూటీ సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ వరప్రసాద్ బ్లడ్ సెంటర్ వైద్యాధికారులు ఆర్. రాజేశ్వరి డాక్టర్ శ్రీశారదా దేవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిజిహెచ్ బ్లడ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీహరిబాబు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీనిలో డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భాగస్వాములయ్యారు.సుమారు 39 మంది యూనివర్సిటీ సిబ్బంది స్వచ్ఛందంగా డాక్టర్ కే ఎల్ రావు భవనం నందు రక్త దానం చేశారు.

## ఎంపీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో



**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-14:**
ఆచంట మండల పరిషత్ అధ్యక్షులు దిగుమర్తి సూర్య కుమారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.ఎస్. ఎస్. ఎస్ కృష్ణమోహన్ శనివారం మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలాభివృద్ధికి సహకరిస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని నూతన ఎంపీడీవోకు సూచించారు. అంతకుముందు నూతన ఎంపీడీవో కృష్ణమోహన్ ఎంపీపీని శాలువాతో సత్కరించారు.

# చిన్నపాటి వర్షానికి మురుగునీరు రోడ్లపైకి దర్శనం

## తిరోగమనంలో పట్టణాభివృద్ధి



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 14:**
చిన్నపాటి వర్షానికి మురుగునీరు రోడ్లపై కి పొంగి ప్రవర్తిస్తుంది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏలేశ్వరం పట్టణంలో అభివృద్ధి కుంటుపడింది. ఏలేశ్వరం పట్టణ అభవృద్ధికి 14వ ఫైనాన్స్ కమిషన్ పట్టణంలో ఆర్ అండ బి రహదారికి ఇరువైపులా వర్షపు నీరు రోడ్డుపై నిల్వ లేకుండా ఉండేందుకు, డ్రైన్ల నిర్మాణానికి 2 కోట్ల రూపాయలు



మంజూరయ్యాయి. కానీ నగర పంచాయతీ అధికారులు డ్రైన్లు ఎత్తులోను, ఆర్ అండ్ బి రోడ్డు వల్లప్రాంతంగా ఉండేటట్లు నిర్మించారు. దీంతో చిన్న వర్షం కురిస్తే చాలు డ్రైన్ లలో మురుగునీరు ఆర్ అండ్ బి రహదారి పైకి దర్శనమిస్తుంది. 14వ ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన రెండు కోట్ల రూపాయలు దుర్వినియగం అయ్యాయని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఏ పట్టణంలో లేని విధంగా ఏలేశ్వరంలో అభివృద్ధి తిరోగమన దిశలో పయనిస్తుందని ప్రజల ప్రధాన ఆరోపణ.

# యోగాంధ్ర పై ఎంపీపీ విస్తృత ప్రచారం



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 14:**
ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర-25 ను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎన్డీఏ కూటమి శ్రేణులు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో పట్టణాల నుండి పల్లెల వరకు ప్రతి గ్రామంలోనూ యోగాంధ్రపై నిత్యం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూనే ఉన్నారు. రాజకీయ నాయకులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా



సంస్థలు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగానే ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి మండల పరిధిలోని పెద్దనాపల్లి గ్రామంలో స్థానికులతో యోగా అభ్యసన కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అభ్యసనం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, మన పూర్వీకులు మనకు అందించిన సత్సంప్రదాయాల్లో యోగా ప్రధానమైనది అన్నారు. యోగాంధ్ర 25 ను విజయవంతం చేయడం ద్వారా ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.

# కైగాల శ్రీనివాసరావుని పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 14:**
వేగేశ్వరపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాసరావు మాతృమూర్తి కైగాల రత్తమ్మ(92) ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ నేపథ్యంలో పలువురు కైగాల శ్రీనివాసరావుని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.



ఇదే క్రమంలో శనివారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వేగేశ్వరపురంలోని కైగాల శ్రీనివాసరావు స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి, శ్రీనివాసరావు మాతృమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. టిడిపి కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు సూరపనేని సూర్య భాస్కర రామ్మోహన్(చిన్ని), నామన పరమేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి

# ఆర్థిక సాయం అందించిన హెల్పింగ్ యూత్

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 14:**
స్థానిక క్వారీ పేట లో అగ్ని ప్రమాద బాధ్యత కుటుంబానికి ఏలేశ్వరం మండల హెల్పింగ్ యూత్ శనివారం ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో శాంతినగర్ కు చెందిన దెయ్యాల రాజు కుటుంబం ఇళ్లు, ఇంట్లో వస్తువులు ఫర్నిచర్ సర్వం కోల్పోయి, కట్టు బట్టలతో మిగిలి నిరాశ్రయులు అయ్యారు. దీంతో దాతలు వాగు సతీష్, మెడ్ ప్లస్ సతీష్, గోల్డ్ షాప్ సతీష్ , హెల్పింగ్ యూత్ సహాయ సహకారంతో బాధితు కుటుంబానికి 25 కేజీల బియ్యం, వంట




సామాగ్రి, ఫ్యాన్, మంచం , వెయ్యి రూపాయల నగదు ను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న బాధితులను కొంతమేర ఆదుకునేందుకు హెల్పింగ్ యూత్ ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ యూత్ సభ్యులు కోక వెంకటేష్, ఎం స్వరూపు, ఎస్.కెఅలీషా, ఎస్.కె అలీ, కే దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గెద్దనాపల్లిలో ఒకే కుటుంబంలో 5 గురు పిల్లలకు తల్లికి వందనం

**-ఒకే సారి 65,000 రూపాయలు అందుకున్న తల్లిదండ్రులు.**

**-కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు**

**కిర్లంపూడి, పెన్ పవర్,జూన్ 14:**
కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో ఒకే ఇంట్లో 5 గురు పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తించింది. దీంతో ఒకేసారి ఆ కుటుంబానికి 65 వేల రూపాయలు 'తల్లికి వందనం' నగదు వారి బ్యాంకు ఖాతాలో జమ అవ్వడంతో మండలంలోని గెద్దనాపల్లి గ్రామంలో కోనా గణేశ్వరరావు, రామ తులసీ దంపతుల కుటుంబంలో ఆనందానికి అవదులులేకుండా పోయాయి. శనివారం జగ్గంపేట



ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ గెద్దనాపల్లి లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి వారి పిల్లలు ధనలక్ష్మి, దినేష్, ధనుష్, రాము, లక్ష్మణ్ లను పేరుపేరునా పలకరించి వారు చదువుకుంటున్న చదువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు తమ పిల్లల చదువులకు సాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మబడి వచ్చేదని ఇప్పుడు మా పిల్లలందరికీ తల్లికి వందనం రావడంతో మా పిల్లలందరినీ చక్కగా చదివించుకుని ప్రయోజకులను చేసుకుంటానని తల్లి రామతులసి ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు,భూపాలపట్నం ప్రసాద్, మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ,టిడిపి నాయకులు బొదిరెడ్ల సుబ్బారావు, కాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ చేయండి-ఆరోగ్యంగా ఉండండి





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 14:**
ప్రతి ఒక్కరు యోగా చేయండి-ఆరోగ్యంగా ఉండండి అంటూ ఏలేశ్వరం మండల అభివృద్ధి అధికారి కెవి సూర్యనారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో యోగాంధ్ర- 25 కార్యక్రమం పై ఎంపీడీవో



ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని సి రాయవరం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో గ్రామ టిడిపి నాయకులు పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి కె వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో యోగాంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నారని, దీనిలో మనము భాగస్వాములు కావాలన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి పట్టణ, పల్లెల్లో యోగాంధ్ర-25 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతిరోజు యోగా చేయండి-ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పి.మణికంఠ, వెలుగు ఏ. పి. ఎం సరస్వతి, గ్రామ సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,ఆశా వర్కర్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ గట్లపై ఆక్రమణలు తొలగించాలి

## నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి విజ్ఞప్తి

**ఆలమూరు,పెన్ పవర్, జూన్ 14**
వంట కాలువ గట్లను ఆక్రమించుకుని ఏవైనా ఏర్పాటు చేసుకుని ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకుని సహకరించాలని నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని పెదపల్ల ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ గట్లపై రాకపోకలు నియంత్రించేలా పలువురు గడ్డి మెట్లు వివిధ రకాల చెట్లను పెంచుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ఇకనైనా ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఉన్న వాటిని వేగంగా స్పందించి తొలగించాలని కోరారు. మరి ముఖ్యంగా గ్రామాల పరిధిలో చెత్తంతా డ్రైనేజీ వ్యవస్థ ద్వారా పంట కాలువలలోకి విడుదల చేస్తున్నారని ఇది ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదన్నారు. అలా ఎవరైనా చేస్తున్నట్లయితే వాటిని కాలువలోకి రాకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. దీనిపై రైతులందరూ సమిష్టిగా నిరోధించడానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చింతలూరు నీటి సంఘం పరిధిలోని పంట కాలువలోకి విజ్ఞప్తులను అతిక్రమించి పనులు చేస్తున్నట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.



# కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో యోగాంధ్ర కార్యక్రమం






**కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 14:**
సుందర గోదావరి తీరాన, ప్రభాత కిరణాల వెలుగులో, పక్షుల కిలకిల రాగాలు, మనోహర ప్రకృతి దృశ్యాల మధ్య, ఆధ్యాత్మిక శోభతో విరజిల్లే కొవ్వూరు గోష్పాద క్షేత్రం విఐపి ఘాట్ లో "యోగాంధ్ర" రాష్ట్రస్థాయి కార్యక్రమం శనివారం విజయవంతంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు ఆధ్వర్యంలో జరిగింది. ఆర్డీవో రాణి సుస్మిత కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. అత్యంత ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, వేద పాఠశాల విద్యార్థులు, వయో వృద్ధులు, మహిళలు, యువత, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బందితో "ఆర్ట్ ఆఫ్ లివింగ్" సంస్థకు చెందిన యోగ గురువు సరోజ యోగాసనాలు వేయించారు. అనంతరం బ్రహ్మకుమారి సోదరి రాజయోగ ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు నిర్వహించే కార్యక్రమానికి సన్నద్ధంగా ఈరోజు యోగా సాధన ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గోష్పాద క్షేత్రం అటు ఆధ్యాత్మికంగానూ, ఇటు పర్యాటకం గానూ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని చెప్పారు. 21వ తేదీన అనేక వేదికల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అన్ని వేదికల్లోనూ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లాలో 7 లక్షల 64 వేల మంది(99 శాతం) యోగాంధ్ర కార్యక్రమంలో నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యోగా చేస్తున్నవారు యోగాంధ్ర కార్యక్రమం తర్వాత కూడా యోగ సాధన కొనసాగించాలని, యోగాను తమ జీవనంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. జూన్ 15వ ఆదివారం గోదావరి నది మధ్య బ్రిడ్జి లంకలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు యోగంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. మనం తీసుకునే ఆహార విషయంలో క్రమ పద్ధతి లేకపోవడం, కంప్యూటర్లపై అధిక సమయం గడపడం, ఒత్తిడి తదితర కారణాలవల్ల చిన్న వయసులోనే ఎక్కువమంది మధుమేహం, మోకాళ్ళ నొప్పులు, గ్యాస్ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి సమస్యలకి యోగా సాధన మంచి పరిష్కారం చూపుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడు పదుల వయసులో ఉన్నా ఇంత ఆరోగ్యంగా ఉండడానికి పరిమితితో కూడిన ఆహారం తీసుకోవడం, నిత్య యోగా సాధనే కారణమన్నారు. మంచి ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని సూచించారు. జూన్ 21వ తేదీన మరింత మంది యోగా సాధన కార్యక్రమంలో పాల్గొనాలని, ఈరోజు వొచ్చిన వారు వారి కుటుంబ సభ్యులతో కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్, నోడల్ అధికారి ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యం ఉన్నందువల్లనే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ప్రభుత్వం గోష్పాద క్షేత్రాన్ని ఎంపిక చేసిందని చెప్పారు. వాడ వాడలా యోగా సాధన చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం అయిన 21వ తేదీ కూడా ఇదే ఉత్సాహంతో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం లభిస్తాయని చెప్పారు. వృక్షాసనం ఆకృతిలో కూర్చున్న యోగ సాధకులను అభినందించారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన విద్యార్థులు, అధికారులు, అన్ని శాఖల సిబ్బందికి ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు చైర్ పర్సన్ బావన రత్నకుమారి, డిఎల్డిఓ స్లీవా రెడ్డి, కమీషనర్ టీ.నాగేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వేద పండితులు, విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపైకి పశువులు ప్రయాణికులకు ఇక్కట్లు






**కాజులూరు, పెన్ పవర్,జూన్ 14:**
కాకినాడ–కోటిపల్లి ప్రధాన రహదారిపై పశువులు స్వేచ్ఛగా సంచరించడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండల పరిధిలోని గొల్లపాలెం,ఆర్యవటం గ్రామాల పరిసరాల్లోని పశువులు రోడ్డుపైకి వచ్చి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో పశువులు రహదారిని అడ్డగించడం వల్ల ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో చిన్నచిన్న వ్యాపారులు,వాహనదారులు పశువుల యాజమాన్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పశువులను రహదారులపైకి వదలకుండా నియంత్రణ విధించాలని, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రయాణదారుల ప్రాణ భద్రత దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల జోక్యం అవసరమని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దే రేషన్



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 14**
మండల పరిధిలోని 18 గ్రామాల్లోని డీలర్లు అందరూ వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దే రేషన్ అందజేయాలని తాహాసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, ఎంఎస్ఓ పద్మ ఆదేశాల మేరకు రేషన్ డీలర్లు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని జొన్నాడలో రేషన్ డీలర్లు వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ వికలాంగులు వృద్ధులు తొందరపడి రేషన్ షాపులకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్దే రేషన్ అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నాడ రేషన్ డీలర్లు వేలంగి వెంకట్రాజు, వీరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకంకు ఈ కేవైసీ చేయించుకోవాలి

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 14:**



అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని అగ్రికల్చర్ ఏవో లక్ష్మీ లావణ్య అన్నారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆలమూరు మండలంలోని మొత్తం 6093 మంది సొంత భూమి కలిగిన రైతులు ఉన్నారని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు ఆర్థిక సాయం అందించే విధంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 20వ తేదీ లోపు ప్రతి రైతు వారి పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలను సందర్శించి అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ఈ కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. అలాగే మండలంలో అందుబాటులో లేని రైతులు ఎవరైనా ఉంటే రాష్ట్రంలో ఎక్కడైనా రైతు సేవా కేంద్రాలలో ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని అన్నారు.

# మంచికి మారుపేరు పల్లా సింహాచలం

### ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 14:**
పల్లా సింహాచలం మంచికి మారుపేరుగా నిలిచారని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి విశాఖపట్నంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈయనతో పాటు ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఉన్నారు. పల్లా సింహాచలం మంచికి మారుపేరుగా నిలిచారని, విశాఖ-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సేవలను మరువలేనివని అన్నారు. పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పల్లా సింహాచలం మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వీరితోపాటు తాడేపల్లిగూడెం జనసేన పార్టీ నాయకులు మద్దాల మణికుమార్, నీలపాల దినేష్, చాపల రమేష్, నల్లగంచు రాంబాబు, అడ్డగర్ల సురేష్, గట్టిం నాని తదితరులు పాల్గొన్నారు.

# తల్లులకు వందనం -బాబు మాట నిలబెట్టుకున్న సూపర్ సిక్స్



**కాజులూరు, పెన్ పవర్,జూన్ 13 :**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం “తల్లికి వందనం” పథకం అమలు చేసింది. జూన్ 12న ప్రకటించిన ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తల్లులు మురిసిపోయారు,విద్యార్థులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఒక్క ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే,వారికి అనుగుణంగా తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడంతో ప్రజల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. “బాబు వచ్చాడు- మా పిల్లల చదువుకి భరోసా దక్కింది” అంటూ తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



స్పందిస్తూ – “ఇంకా కొందరికి ఖాతాల్లో డబ్బులు జమ కాకపోతే, తగిన ఆధారాలతో సచివాలయంలో చెక్ చేయించుకోవచ్చు. ఇంకా సమయం ఉంది కాబట్టి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు” అని సూచించారు. పిల్లల విద్యను ప్రోత్సహిస్తూ తల్లులకు ఆర్థిక సహాయం అందించడంలో ఈ పథకం మైలురాయిగా నిలుస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయంతో విద్యార్థుల భవిష్యత్తు మెరుగవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. అలాగే గ్రామాల్లో తల్లికి వందనం పథకం ద్వారా బ్యాంకుల వద్ద తమ ఖాతాల్లో పడ్డ డబ్బులు తీసుకున్న తల్లులను కూటమి నేతలు, కార్యకర్తలు కలిసి వారి మాటల్లో తెలుసుకున్నారు.

# సైబర్ నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

### - పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు





**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 14,**
సైబర్ నేరాలు పట్ల తమ తమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని మండలంలోని ఆయా గ్రామాల పెద్దలను పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు కోరారు. జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల గ్రామ పెద్దలకు సైబర్ నేరాలతోపాటు పలు అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీహరిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ రకాల సైబర్ నేరాలు, మోసాలు ప్రాపర్టీ నేరాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శక్తి యాప్, శక్తి యాప్ వల్ల ఉపయోగాలు, డ్రగ్స్ వద్దు బ్రో, బహిరంగ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, వాటి ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తమ గ్రామాల్లో గ్రామ ప్రజలకు వీటన్నిటి పైన అవగాహన కల్పించి తమ గ్రామాల ప్రజలు ఎటువంటి మోసాలకు, నేరాలకు గురికాకుండా చూడాలన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురి కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె, శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి సతీష్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### తాబేళ్ళను స్వాధీనం చేసుకున్న

# పోలీసులు

**గోకవరం, పెన్ పవర్, జూన్ 13 :**
శనివారం మెయిన్ రోడ్డులోని ప్రయివేటు ఖాళీ స్థలంలో 7 గోనె సంచుల్లో ఉన్న సముద్రపు తాబేళ్ళను గుర్తించి వాటి సంరక్షణ నిమిత్తం రాజమహేంద్రవరం అటవీశాఖ అధికారులకు స్వాధీనం పరిచినట్లు ఎస్సై





వివిఎన్వీ పవన్ కుమార్ తెలిపారు. 7 సంచుల్లో 298 తాబేళ్లు ఉన్నట్లు ఎస్సై తెలిపారు. వీటిని అక్రమ రవాణా చేస్తున్న వారిని త్వరలోనే పట్టుకుంటామని ,ఇటువంటి వన్యప్రాణులను అక్రమ రవాణా చేసే వారిపై నిఘా ఉంచి గుర్తించి కేసులు పెడతామని ఎస్సై అన్నారు. పోలీసులు నుండి స్వాధీనం చేసుకున్న 298 తాబేళ్లలో అప్పటికే 22 తాబేళ్లు చనిపోయినవని మిగిలిన 276 తాబేళ్ళను తమ సిబ్బంది దేవీపట్నం మండలం పోశమ్మగండి రేవు వద్ద గోదావరినదిలో విడిచిపెట్టడం జరిగిందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దావీదు రాజు తెలిపారు.

## ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 14:**
జగ్గంపేట శివారు పోలవరం కాలువ పక్కన పేకాట ఆడుతున్నట్టు సీఐ వై ఆర్కే శ్రీనివాస్ కు వచ్చిన సమాచారం మేరకు శనివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.10,100 స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎసై రఘునాథరావు తెలిపారు.

## నిబంధనల పేరుతో కొంతమందికే తల్లికి వందనం

### - ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

### - వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 14:**
ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తల్లికి వందనం పేరుతో ఎన్నో ఆంక్షలు పెట్టి కొన్ని వేల మందికి తల్లికి వందనం పథకం వర్తింప చేయకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆరోపించారు. అమలు కాని హామీలు గుప్పించిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లుల ఖాతాల్లో 13 వేలు జమ చేశారని మిగిలిన రెండు వేలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉండే విధంగా జీవో ని అమలు చేశారన్నారు. ఎన్నికల్లో 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 2 వేలు తగ్గించడం దారుణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకం పేరుగా ప్రవేశపెట్టిన పథకాన్ని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం పేరుగా



మార్చి విద్యుత్ వినియోగం, నెలసరి ఆదాయం, ఇంకా ఎన్నో నిబంధనల పేరుతో ఆంక్షలు విధించి నియోజకవర్గంలో తల్లికి వందనం పథకంలో వేలాది మంది విద్యార్థులు అనర్హులుగా సచివాలయాల్లో పేర్లు విడుదలవడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని గిరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హైకోర్టు ఆదేశాల మేరకు 100 అడుగుల రోడ్డు విస్తరణ తక్షణమే ప్రారంభించాలి





- రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు తక్షణమే ప్రారంభించాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం 100 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ మేరకు శనివారం పాడేరు పట్టణంలో ఎమ్మెల్యే మత్స్యరాస నాయకత్వంలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు, రోడ్డు ఇరువైపులా అక్రమ నిర్మాణాలను తొలగించి 50o50 అడుగుల వెడల్పుతో విస్తరించాలని అధికారులను కోరారు."గిరిజన ప్రాంత అభివృద్ధికి ఇది చాలా కీలకం. రోడ్డు విస్తరణ జరిగితే భవిష్యత్ తరాలకు ట్రాఫిక్ సమస్యలు, అత్యవసర సేవలకు ఆటంకం కలుగదు. కొన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరం.హైకోర్టు ఆదేశాల ప్రకారం పనులు అడ్డంకులు లేకుండా సాగాలి. లేదంటే మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తాం" అని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, కించురు సర్పంచ్ వంతాల రాంబాబు, కాడేలి సర్పంచ్ వనుగు బసవన్నదొర, మాజీ సర్పంచులు మినుముల కన్న పాత్రుడు, శరభ సూర్యనారాయణ, ఇతర నాయకులు సుబ్రమణ్యం, యువజన ప్రతినిధులు




తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సమక్షంలో యోగాసనాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్14:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం యోగ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన సారాధ్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యోగా వలన మనసుకు ప్రశాంతత ఉంటుందని శరీరానికి ఆరోగ్యము ఉంటుందని తెలిపారు. యోగ అనేది శరీర మనసు మరియు ఆత్మ మధ్య సమతూల్యతను సాధించేందుకు ఉపయోగించే ప్రాచీన భారతీయ సాధన పద్ధతి అని తెలిపారు. యోగాసనాలు శరీరాన్ని బలంగా మరియు స్థిరంగా మారుస్తాయి. సురక్షితంగా వ్యాయామం చేయటం వల్ల కండరాల సడలింపు జరుగుతుంది. శ్వాసక్రియ మెరుగుపడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది.రక్తప్రసరణ మెరుగవుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మనోధైర్యం మానసిక స్థిరత్వం ధ్యానం మరియు ప్రాణాయామం మానసిక ప్రశాంతతను తీసుకువస్తాయి.ఆత్మ నియంత్రణను అభివృద్ధి చేస్తుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక గంట యోగా చేయడానికి ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ విజయ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, మహిళా పోలీస్ భారతి, వెటర్నరీ అసిస్టెంట్ బేరా బాలయ్య, సచివాలయం ఏఎన్ఎం, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలు కూడా వర్తింపచేయాలి,

**హుకుంపేట పెన్ పవర్ జూన్14** రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా. దానిలో.రాష్ట్రవ్యాప్తంగా 13325 గ్రామపంచాయతీలో సర్పంచులు ఉంటే వారి పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింపు కాలేదు,అని సమ్మెడ పూర్ణిమ. అన్నారు రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం అనేక నిబంధనల పేరుతో అర్హులైన వారికి కూడా అందటం లేదు. అని ఆమె ఆగ్రహం ధ్వజమెత్తారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచుల పిల్లలకు. రావడం లేదు, సర్పంచులు.ప్రభుత్వ ఉద్యోగులని అంటూ. వారికి పథకాలు. అందించకపోవడం. దారుణమని ఆమె అన్నారు, రాష్ట్రంలో ఉన్న సర్పంచ్లలో ఎక్కువ మంది ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వారే సర్పంచులుగా వున్నారు అని వారు దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే,అని అమ్మే ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులకు గౌరవ వేతనం నెలకి 3000 ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులని చెప్పడం చాలా దారుణం,అని ఆమె బాధను వ్యక్తం చేశారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ,పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే స్పందించి తల్లికి వందనం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలకు వర్తింప చేసేలా నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు.. తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచ్ల పిల్లలకు వర్తింప చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వితంతువులకు పెన్షన్ మంజూరు చేయాలి...!

మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు అభ్యర్థన



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:** వితంతువులకు పెన్షన్ మంజూరు చేయాలని మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు కోరారు. భర్త చనిపోయిన వెంటనే భార్యకు పెన్షన్( స్పోజ్ ) మంజూరు చేయడం శుభ పరిణామమే అని ఆయన అన్నారు. అయితే గత 4 సంవత్సరాల క్రితం భర్తలు చనిపోయి వితంతువులుగా మండలంలో కొంతమంది ఉన్నారని వారికి వెంటనే వితంతువు పెన్షన్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వితంతు పెన్షన్ల కొరకు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఇలా జరిగితే వితంతు పెన్షన్ దారులు కూటమి ప్రభుత్వంపై మండిపడుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వితంతు పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని శివరామరాజు కోరారు.

## ముస్లిం బాలుడి ఫీజుకోసం వాసుపల్లి రూ. 5000 సాయం



- వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 1,70,467 మందికి అ%జీ%మ్మవడి వచ్చింది
- తల్లికి వందనం లక్షకు పైగా అనర్హులు చేశారు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 14 :**లిఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ. 15000 ఇస్తామని కూటమి నేతల హామీ ఇచ్చి లక్షమంది పైగా అనర్హులు చేసి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ విమర్శించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో 39 వ వార్డు పోస్ట్ ఆఫీస్ ప్రాంతానికి చెందిన రెహానా భాష (12) స్కూల్ ఫీజుకి వాసుపల్లి గణేష్ కుమార్ 5000 ఆర్థిక సాయం చేశారు,ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది తర్వాత తల్లికి వందనం పథకం హడావిడిగా ప్రారంభించి లబ్ధిదారుల సంఖ్యలో భారీ కోత విధించారన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో 1,70,467 మందికి అమ్మవడి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో మూడు లక్షల నుండి మూడున్నర లక్షలు మంది విద్యార్థులు లబ్ధి చేరుతుందని భావించారు. కానీ 12000 జీతాలు దాటిన వారికి, 300 యూనిట్లు కరెంట్ బిల్లులు, ఆస్తులు లేని వారికి ఆస్తులు ఉన్నట్లుగా చూపించే అర్హులైనవారిని లక్ష మంది పైగా విద్యార్థులకు తల్లికి వందనంలో కోత విధించారన్నారు. పేదల గుండెచప్పుడు తెలిసిన జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు నేరుగా ప్రజల ఖాతాల్లో అర్హులందరికీ చేర్చిన ఘనత వైయస్ఆర్సీపీ దేనన్నారు. కానీ 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు ఇచ్చిన పథకాలు అమలు చేయలేక, మభ్యపెడుతూ అర్హులైన పేదవాడి ఉసురు పోసుకుంటున్నాడని అన్నారు. ఎంతోమంది పిల్లలు బడి ఫీజులు అమ్మ ఒడి ద్వారా వస్తాయని ఎదురుచూసిన వారికి కూటమి ప్రభుత్వం నిరాశ మిగిల్చిందన్నారు. ఈ చేతకాని ప్రభుత్వ విధానాల వలన సంక్షేమం నోచుకోని పేద ప్రజలు మళ్లీ వారి పిల్లల్ని స్కూలు మానిపించే పరిస్థితులు తీసుకొస్తున్నారని మండిపడ్డారు. పేదవాళ్ళకి నాణ్యమైన విద్య అందించేందుకు కార్పొరేటర్ స్థాయిలో స్కూల్లో అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్రెడ్డికి దక్కుతుందన్నారు. నాడు జగనన్న బడి పిల్లలకు అమ్మ ఒడి, కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్లు అందజేసి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడా రు. కానీ నేడు కూటమి ప్రభుత్వం మళ్లీ ఆంధ్రప్రదేశ్ పాలనను అంధకారంలోకి నెట్టే ప్రయత్నాలు చేస్తోందన్నారు. సంవత్సరంలోనే విసుగు చెందిన ప్రజలు మళ్లీ జగనన్న సుపరిపా లనను కోరుకుంటున్నారని వాసుపల్లి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 39 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, సౌత్ బూతు కమిటీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్,30వ వార్డ్ అధ్యక్షుడు దశమం తలు మాణిక్యాలరావు , 38 వ వార్డ్ సన్యాసి రావు, సౌత్ యూత్ అధ్యక్షుడు తాడి రవితేజ, వేణు, సత్య, వెంకటి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధి నిధులను "తల్లికి వందనం"కు దారి మళ్లించడం రాజ్యాంగ విరుద్ధం

- రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 14:**గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం "తల్లికి వందనం" పథకానికి దారి మళ్లించడం విడ్డూరమని, దీన్ని తీవ్రంగా తప్పు పడుతున్నామని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యుడు కుందేరి రామకృష్ణ అన్నారు.ఈ చర్యను దుర్మార్గమైన ప్రక్రియగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 446.49 కోట్ల నిధులను గ్రామ పంచాయతీల ఖాతాలోకి తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు."ఈ నిధులు గ్రామాల్లో త్రాగునీరు, శానిటేషన్, సీసీ రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కోసం ఉపయోగించాల్సినవి. కానీ వాటిని ఎన్నికల హామీల కోసం వాడటం గ్రామ అభివృద్ధికి నష్టం కలిగిస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు."దేశానికి గ్రామాలే పునాదులు. అలాంటి గ్రామాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులను వేరే పథకాలకీ దారి మళ్లించడం రాజ్యాంగ విరుద్ధం, ప్రజావ్యతిరేకం. ఇలాంటి చర్యలు కొనసాగితే ఈ కూటమి ప్రభుత్వం ప్రజల నుంచి భారీ మూల్యం చెల్లించక తప్పదు," అని ఆయన హెచ్చరించారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14 :**భారత ప్రధానిగా సరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టి 11 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పనులను ప్రజలకు వివరించాలని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు అధ్యక్షతన కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో పార్టీ కొయ్యూరు మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... ప్రధానిగా రెండు పర్యాయాలు పూర్తి కాలం పని చేసి మూడో పర్యాయం సైతం ప్రధానిగా ఎంపికై 11 ఏళ్లు నిర్విరామంగా సుపరిపాలన అందజేసిన ఘనత ప్రధాని సరేంద్ర మోడీ కే దక్కుతుందన్నారు. ఈ 11 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి నుండే ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ నేతలు కార్యకర్తలపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఈనెల 21న విశాఖ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్టర్ చేయించుకున్న కార్యకర్తలు నేతలు విశాఖకు తరలి వెళ్లాలని, అలాగే మిగిలిన వారంతా ఆయా గ్రామాలు ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి



చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాడేరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ మంగతల్లి, పార్టీ జిల్లా నేత మేడిబోయిన చక్రరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, మండల మహిళా అధ్యక్షురాలు అచ్యుతవాణి, ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ జిల్లా నేత గాలి దేముడు, మండల కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు మల్లేష్ చిన్నిరాజు అన్నపూర్ణ సత్యవతి శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితర పలువురు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు సకాలంలో చెల్లించాలి

గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 14:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న లబ్ధిదారులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయినకుమారి డిమాండ్ చేశారు.ఆమె శనివారం మొండిగడ్డ పంచాయతీ మొండికోట గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న వారితో కలిసి మాట్లాడారు. వారితో కలిసి పని చేశారు. పనులు చేస్తున్నాము కానీ వేతనాలు పడటం లేదని జాబ్ కార్డుదారులు ఆమెకు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలో ఉపాధి హామీ పథకం పనులు చేసిన కార్డుదారులకు రెండు నెలలు గడుస్తున్న కొంతమందికి వేతనాలు పడటం లేదని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న లబ్ధిదారులకు సకాలంలో వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ద్విచక్ర వాహన ప్రమాదం- వ్యక్తికి తీవ్రగాయాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపుపేట వద్ద శనివారం ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా గణపవరం కి చెందిన త్రిమూర్తులు లకవరపు పేట నుంచి ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా కోడిసింగి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు.ఈ



ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. కాగా స్థానికులు 108 కు ఫోన్ చేసి ఏరియా ఆసుపత్రికి తరలించారు.కోడిసింగిలో బంధువుల ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు.

# యోగాంధ్రలో సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు భాగస్వాములు కావాలి






- యోగపై సమాచారం ఇచ్చేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 14** :అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన నగరంలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి పాల్గొనే యోగా కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయా సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నగరంలోని కేంద్ర ప్రభు త్వ, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో యోగాం ధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తమ సంస్థల తరపున యోగా దినోత్సవంలో ఎందరు, ఏయే ప్రదేశాల్లో పాల్గొంటారనే సమా చారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని కోరారు. అన్ని కేంద్ర సంస్థలు, పరిశ్రమలు తమ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. తమ సంస్థల ఆవరణల్లో అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో యోగ దినోత్సవం నిర్వహిస్తున్నామని పోర్టు ట్రస్టు, స్టీల్ ప్లాంటు, హెచ్.పి.సి.ఎల్., కోరమాం డల్, దివీస్, ఐ.ఐ.ఎం. రైల్వే ప్రతినిధులు తెలిపారు. యోగా దినోత్సవంలో పాల్గొనే వారందరికీ టీ షర్టులు, మేట్లు జిల్లా యంత్రాం గం తరపున అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో వుండేం దుకు వీలుగా బీచ్ రోడ్డులో వున్న రెస్టారెంట్లు, హొటళ్ల యాజమాన్యాలతో మాట్లాడి ఆరోజుకు ప్రజలు వినియోగించేందుకు అనుమతించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వాణిజ్య పన్నులు, ఆహార భద్రత శాఖల అధికారులను ఆదేశించారు.యోగ కార్యక్రమంలో పాల్గొనదల చిన వారికి అవసరమైన సమచారం అందజేసేం దుకు సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై సమాచారం కోసం ఈ హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. 0891-2942015, 2942040, 2942044, 2942055 ల్యాండ్ లైన్ నెంబర్లకు ఫోన్ చేస్తే సమాచారం అందజేస్తారని పేర్కొన్నారు.

## జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మతనూజరాణి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 14:**అరుకు లోకసభ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజరాణి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్ సి ఎస్ టీ) చైర్మన్ అంటార్ సింగ్ ఆర్యను న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆదివాసీ గిరిజన ప్రాంతాలలో ఎదురవుతున్న కీలక సమస్యలను వివరంగా విన్నవించారు.ఈ సందర్భంగా ఆమె, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలు, మౌలిక సదుపాయాల అభావం (రవాణా, విద్య, వైద్యం వంటి రంగాల్లో), ఉపాధి అవకాశాల కొరత వంటి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేగాక, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ మేరకు ఆమె నివేదిక సమర్పిస్తూ, కేంద్రం స్థాయిలో పటిష్ట నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతులను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంటార్ సింగ్ ఆర్య హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దెల గురుమూర్తి కూడా పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా చోడవరం లో రక్తదాన శిబిరం విజయవంతం




**చోడవరం పెన్ పవర్ జూన్ 14,**ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాక్ ఫ్రెండ్స్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా సకురు కొటేశ్వరరావు తను 13వ సారి రక్తదానం చేశారు, ఇది ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరి ప్రాణాలను రక్షించగలము. అందరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ శిబిరంలో 50 మంది రక్తదాతలు పాల్గొన్నారు. వారందరికీ ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాక్ ఫ్రెండ్స్ సభ్యుల - నరేంద్ర, షణ్ముఖ, నాయుడు, చక్రీ, మధు, మూర్తి, సాయి కృషిని నిర్వాహకులు అభినందించారు

## లారీ ఢీ కొని స్పాట్ లో రెండు పాడి గేదెలు మృతి.





**లక్ష 30 వేలు నష్టపరిహారం చెల్లింపు.**

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:**ప్రమదశాత్తు హైవే రోడ్డు లో చోటుచేసుకున్న దుర్ఘటనలో రోడ్డు పై వెళుతున్న రెండు పాడి గెదేలను లారీ ఢీ కొనటంతో అక్కడక్కడే రెండు పాడి గేదెలు మృతి చెందాయి.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ హెచ్ 516హై వే రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న ఒక వాటర్ ట్యాంకర్ కొయ్యూరు మండలం కాట్రగడ్డ సమీపంలో హై వే రోడ్డు పై రెండు పాడి గేదెలు వెళుతుండగా వాటిని వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టంది. దీంతో ఆ గేదెలు అదే రోడ్డులో స్పాట్ లోనే మృతి చెందాయి. దీంతో ఇదే రోడ్డు లో వెళుతున్న పలువురు చూసిన ఈ సంఘటన పై హై వే రోడ్డు లో పనిచేస్తున్న వాహనదారులకు తెలపగా తమకెమి తెలియదని చెప్పటంతో పాడి గేదెల యాజమాని వెలుసురి రామారావు గ్రామస్తులతో చర్చించి గెదేలు మృతి చెందటానికి గల ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో హై వే రోడ్డు లో పనిచేస్తున్న ఒక లారీనీ మరో లారి లాక్కొని వెళుతున్న నేపథ్యంలో భాదితులు ఆయా లారీని లాక్కొనే కారణాలను తెలుసుకున్నారు. దీనిలో ఒక లారీకి ఎదుర పార్ట్ దెబ్బతిని ఉండగా అనుమానించిన కాట్రగడ్డ, నడింపాలెం గ్రామాల గిరిజనులు వాటిని నిలిపేశారు. దీంతో దెబ్బ తిన్న లారీకి మృతి చెందిన గేదే తల వెంట్రుకలు గుచ్చుకుని ఉండటం, యాకిస్నెంట్ అయిన ప్రదేశంలో లారీకి చెందిన ఎదుట మటగర్ర్ పడిఉండటంతో హై వే లారి ఢీ కొట్టడతోనే రెండు గేదెలు మృతి చెందినట్టు గుర్తించిన అనవాలతో ధ్రువీకరించారు. భాదితుడు ఎలుసూరి రామారావు చెందిన 2, గేదెలు రెండు లక్షల విలువ ఉంటుందని ,ఆ అమౌంట్ పూర్తిగా చెల్లిస్తేనే లారీలను వదులుతామని లేనిపక్షంలో కేసు పెడతానని తెలపటంతో గ్రామస్తులతో చర్చల అనంతరం లారీ యాజమాని 1.30 లక్షల రూపాయిలు రెండు గేదెలకు నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించారు . దీంతో సమస్య పరిష్కారం అయినట్టు నదింపాలెం గ్రామస్తులు, భదితుడు రామారావు తెలిపారు.

## రింతాడ గ్రామంలో విద్యుత్ సమస్యకు ముగింపు - స్పందించిన లైన్మెన్‌లకు గ్రామస్తుల కృతజ్ఞతలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామంలో గత ఐదు రోజులుగా ఒక ఫేస్‌కు కరెంట్ లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళలలో చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను గ్రామస్థులు లైన్మెన్‌కి తెలియజేసినప్పటికీ, విద్యుత్ ఫీజు పడిపోవడంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి.గ్రామంలో విద్యుత్ అంతరాయం ఒక వారం పాటు కొనసాగుతున్న విషయాన్ని గమనించిన ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, వెంటనే స్పందించి లైన్మెన్ నారాయణమూర్తి కి ఫోన్ ద్వారా సమస్యను వివరించారు.వెంటనే స్పందించిన నారాయణమూర్తి శనివారం ఉదయం 10 గంటలకు సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని, అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు.ఈ మరమ్మతుల పనిలో లైన్మెన్ రామకృష్ణ, హెల్పర్ లైన్మెన్ నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గ్రామం మరోసారి వెలుగులోకి వచ్చి, ప్రజల్లో ఆనందం నెలకొంది.ఈ సందర్భంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుని ఇబ్బందిని పరిష్కరించిన విద్యుత్ శాఖ సిబ్బందికి ం ముఖ్యంగా నారాయణమూర్తి, రామకృష్ణ, నాగేశ్వరరావు, ప్రసాద్ లకు గ్రామస్తులు మరియు ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

## కొండ శిఖర గిరిజనులకు తీరని కష్టాలు.

సొంతంగా రోడ్డును నిర్మించుకుంటున్న వల్లాడ గ్రామస్తులు.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 14. పెన్ పవర్.** మండలంలో గల లోముట రాయగడజము పంచాయతీ.వల్లాడ గ్రామ ప్రజల కష్టాలు నేటి నుండి ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా వల్లాడ గ్రామ ప్రజలు మీడియాతో మాట్లాడుతూ. మా గ్రామానికి గత2021 లో పంచాయతీరాజ్ ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో రోడ్డును ప్రారంభించారు ఆ రోడ్డు సక్రమంగా పూర్తవ్వకముందే నిలిపివేశారు ఏ కారణం చేత రోడ్డును ఆపేశారు అనేది మా గ్రామస్తులు ఎవరికీ తెలియదు. అంతేకాక మధ్యలోనే నిలిపివేయడం వలన వర్షకాలం వచ్చేసరికి నడవడానికి సరైనా రహదారి లేక. జ్వరం వచ్చిన గర్భిణీలను హాస్పటల్ కు తరలించాలన్న డోలీమోతల్లో ఏరియా హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళవలసి వస్తుంది ఆ సందర్భంలో ఒక్కొక్కసారి ప్రాణాప్య కూడా జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని. వల్లాడ గ్రామస్తులు కన్నీరు మున్నీరై ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు రేషన్ బియ్యం తెచ్చుకునేందుకు రోడ్డు ఇబ్బందిగా ఉండడంతో మా గ్రామస్తులమందరము సొంతగా గుంతలను పూడ్చే కార్యక్రమం గత మూడు రోజులుగా చేస్తున్నామని. అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మా గిరిజనులపై దృష్టి పెట్టి మా కష్టాన్ని గుర్తించి రోడ్డుని పూర్తి చేస్తారని గ్రామస్తులందరము సంబంధిత అధికారులకు ప్రభుత్వానికి కోరుకుంటున్నాం అని గ్రామస్తులు వాపోయారు.

## ఎమ్మెల్యే గారు.... మీ ద్వంద వైఖరి ఏంటి సారూ...!

- భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:** ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ విషయంలో మీ పార్టీ ద్వంద వైఖరి ఏమీటంటూ?పాడేరు వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వరాజును ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు.ఆర్ అండ్ బి రోడ్డు అక్రమ నిర్మాణాలను తొలగించి,విస్తరణ చేయాలని ఎమ్మెల్యే ప్రకటన సంతోషకరమే, కానీ ఆర్ అండ్ బి రోడ్డు స్థలాలపై అక్రమ నిర్మాణాలు చేస్తే,వాటిని తొలిగించాలని హై కోర్టు ఆదేశిస్తే, వైసీపీకి చెందిన జెడ్పీటీసీ, ఎంపీపీ,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ,సర్పంచ్ లు రోడ్డు ప్రక్కన అక్రమ నిర్మాణాలు తొలగిస్తే ఏజెన్సీ శవాల గుట్టగా,స్మశానంలాగా మారి పోతుందని తెగ గగ్గోలు పెడుతున్నారన్నారు. కొందరు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారన్నారు. విశ్వేశ్వరరాజు వైసీపీకి చెందిన ఎమ్మెల్యేనే కాకుండా,పార్టీ జిల్లా అధ్యక్షుడుగా పార్టీకి చెందినవారిని ఎందుకు నిరోధించడం లేదన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి వర్తక సంఘం వారితో కలసి అక్రమ నిర్మాణాలన్నీ సక్రమమే అంటూ జిల్లా కలెక్టర్ మీద ఒత్తిడి తేవడం తెలిసిన విషయమేనని, కేవలం ఆమెకు వ్యతిరేకంగానే మాత్రమే ఎమ్మెల్యే ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ విషయంలో హైకోర్టు ఆదేశాలను పాటించాలంటున్నారా? అనే సందేహం కలుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు .ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ విషయంలో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పెద్ద,పెద్ద నాయకులు మాట్లాడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని, ఎన్నికల సమయంలో ఎంతో మంది నాయకులు ప్రజల పక్షాన ఉంటామని, ఇప్పుడు మొహం చాటేసారని ఆయన ఎద్దేవా చేసారు.

## ఎంతో బాధ్యత తీసుకొని యోగడే విజయ వంతం చేయాలి





**బిమిలి,పెన్ పవర్, జూన్ 14** :మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తేదీ 21న యోగడే సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో తేదీ 21న జరగవలసిన కార్యక్ర మానికి మన భీమిలి నియోజకవర్గం మాజీ మంత్రి శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మధుర వాడ జోన్ 2 ఆరో వార్డు పిఎం పాలెం లో ఆరో వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు45,46, 48,49 సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ యోగ డే కార్యక్ర మాన్ని జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బంది ఆర్పీలు అందరూ ఎంతో బాధ్యతుని తీసుకొని దీన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు కూటమి ప్రభుత్వం ఏ విధమైన ఆదేశా లిచ్చిన దాన్ని సీరియస్ గా తీసుకొని పనిచే యాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పార్ల మెంటు తెలుగు యువత అధ్యక్షులు గోరే గురునాథ్ ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్య నారాయణ వర్మ జీవో పాపారావు సచివాలయం సిబ్బంది హను మంతరావు, కిరణ్,సునీల్,రమేష్,లక్ష్మణ, రమే ష్,ఆర్ పి లు ఉదయ లక్ష్మి,కవిత,రూప తదిత రులు ఈ కార్యక్రమం పాల్గొని జయ ప్రదం చేయడం జరిగింది

# అన్నీ గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ గెలవాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలేం మండలంలోని 37 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని రఘునాథపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకు అనుగుసంగా అందరు కృషి చేయాలని . పదవులు అందరికి రావని, పని చేసే ప్రతి కార్యకర్త కాలర్ ఎగరవేసుకునేలా చేస్తానని ఏ ఒక్కరు కంగారు పడవద్దని, కష్టపడే వాళ్లకు పదవులు వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. మీరు పదవులలో కూర్చుంటే మీరు నాకు ఇచ్చిన స్థానానికి విలువ ఉంటుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన జరిగిందని, కులాగణన చేయగలిగిన దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఉందని, రాహుల్ గాంధీ ఆలోచనలతో దేశ ప్రధాని మోడీ కులాగణన చెయ్యక తప్పడం లేదని, రేపు కర్ణాటక లో కులగణన జరుగనుందని, ఎస్సి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు కూడా ఇస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, అభివృద్ధి గురించి నాకు గుర్తు చేయడమే అది అవ్వడం అవ్వకపోవడం నేను చూసుకుంటానని, నేను గెలిచిన తర్వాత రోజు విడిచి రోజు మీ మధ్యలో ఉంటున్నానని, నాకు మీరు ఇచ్చిన గౌరవం జన్మ జన్మలకు మర్చిపోనని, మీ గ్రామాల్లో ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు ఇచ్చిన ఘనత నాదే,ఇప్పటికే 5, 6 వందల కోట్ల నిధులు తీసుకుని వచ్చా రఘునాథపాలెం మండలానికి, ఇంకా ఎన్ని వందల కోట్లు అయినా తీసుకుని వస్తానని, 21 వేల కోట్లు రైతు బంధు కింద ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన పథకాలతో పాటు కొత్త పథకాలు కూడా అందిస్తున్నామని,

ఉద్యోగస్తులు వారి బాకీలు, వారికి 5 డీఏ లు పెండింగ్ ఉన్నాయి వారికి 10 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, అన్ని గత ప్రభుత్వం చేసి పోయిన ఘనతేనని అన్నారు. , అయిన అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, మీనాక్షి నటరాజన్ వచ్చిన నాటి నుండి కష్టపడే వారికి పదవులు ఇవ్వాలని నిర్ణయించారని, మొన్న ఇచ్చిన మంత్రి పదవులలోనూ అందరికీ అవకాశం ఇచ్చామని, పదవులు ఊరికే రావు కష్టపడే వారికే వస్తాయని అన్నారు.

మీరు ఏ గ్రామానికి రమ్మంటే ఆగ్రామానికి వస్తానని, మీరు ఐక్యంగా లేకుంటే మీ మధ్యలో బిఆర్ఎస్ వాళ్ళు గొడవ పెట్టీ వాళ్ళు ఎగేసుకుని పోతారని ముఖ్య కార్తల సమావేశంలో మంత్రి తుమ్మల అన్నారు.

# గచ్చిబౌలి లో పలు పబ్బులపై ఎస్ఓటి దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలిలోని పలు పబ్బులపై సైబరాబాద్ ఎస్వోటీ అధికారులు దాడులు నిర్వహించారు.ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్ లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలను పసిగట్టే శునకాలను వినియోగంచారు. ఈ తనిఖీల్లో నలుగురికి డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది. డీజీ ప్లేయర్ శివ సైతం డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారించారు. రణ.

## పాలకోడేరులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పర్యటన

## అనుమతుల్లేని భవంతిని కూల్చేయాలని ఆదేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అర సెంటు స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని కూల్చేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు.పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవా నికి విచ్చేసిన ఆయన పక్కనే నిర్మిస్తున్న భవనాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు.గ్రామకార్యదర్శి గోపి సమాధానమిస్తూ ఈ భవనానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అయినా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేసారని తెలిపారు.

అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మీరేం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. ఈ బిల్డింగును వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు.

# తాడిపత్రిలో హై టెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తాడిపత్రిలో మరోసారి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి కి రావడానికి సిద్ధమైయారు. అయనను అడ్డుకోవడానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు,జెసి అనుచరులు సిద్దమయ్యారు,. ఈ నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్దకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి రాకుండా తిమ్మంపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వాలని పెద్దారెడ్డి రోడ్డు పైనే బైఠాయించారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ ప్రారంభ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న పలువూరు ప్రముఖులు మంత్రి నారాయణ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ న్ సుబ్రమణ్యన్,మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ.దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆయనకి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# దమ్ముంటే నిరూపించండి

# వైసీపీకి లోకేష్ మరో సవాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లికి వందనం డబ్బులో రూ.2వేలు తన ఖాతాలో పడుతున్నట్లు చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని, లేకుంటే చట్టప్రకారం ముందకు వెళతానని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వైసీపీకి సవాల్ విసిరారు. "తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేష్ ఎకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మీకు 24 గంటలు టైం ఇస్తున్నా.. దమ్ముంటే, అది నిరూపించండి. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీ పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. మీ ఫేక్ ప్రచారంపై కఠినమైన చర్యలు ఉంటాయి" అని వైసీపీని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

## ఏపీలో టాలీవుడ్ కు మంచి రోజులేనా

# సీఎంతో పెద్దల భేటీ






**హైదరాబాద్ పెన్ పవర్:**
: ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఎట్టకేలకు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఏపీ సీఎం చంద్రబాబును కలవనున్నారు. వాస్తవానికి అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే ముఖ్యమంత్రిని సినీ ప్రముఖులు కలవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం లేదు. అయితే సినీ పరిశ్రమకు చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మాత్రం సినీ పెద్దలు కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. పనిలో పనిగా తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించే ప్రయత్నం చేశారు. అయితే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని సినీ పరిశ్రమ పెద్దలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. త్వరలో మీరంతా సీఎం చంద్రబాబును కలవాలని సూచించారు. అయితే ఇటీవల హరిహర వీరమల్లు సినిమా విడుదల ప్రకటన వచ్చింది. అంతకంటే ముందే సినిమా థియేటర్ల బంద్ ప్రతిపాదన వచ్చింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. చిత్ర పరిశ్రమ కోసం తాను కృషి చేస్తుంటే తనకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారా? అంటూ పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు తర్వాత జరిగిన పరిణామాలతో ఈ నెల 15న సినీ పరిశ్రమ పెద్దలు ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు అపాయింట్మెంట్ తీసుకున్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ విస్తరించే ప్రయత్నం జరగడం లేదు. కేవలం హైదరాబాద్ కు సినిమా షూటింగులు పరిమితం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కేవలం సినిమా మార్కెట్ కు పరిమితం అయింది. విశాఖలో షూటింగులు జరుగుతున్నా హైదరాబాద్ స్థాయిలో మాత్రం సాగడం లేదు. అవుట్ డోర్ షూటింగ్ లలో భాగంగా గోదావరి జిల్లాల్లో సైతం మునుపటి మాదిరిగా జరగడం లేదు. విజయవాడ తో పాటు తిరుపతి పరిసర ప్రాంతాలు షూటింగులకు అనుకూలంగా ఉన్నా సినీ నిర్మాతలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అటు విశాఖ మన్య ప్రాంతం సినిమా షూటింగులకు అనుకూలం. అయితే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరణకు ఇదే సరైన సమయం. ఎందుకంటే ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమ విస్తరణకు.. ఆ రంగ ప్రముఖులకు కీలక సూచనలు ఇస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోందిసినిమా మాధ్యమం పై ఆధారపడి వేలాది మంది బతుకుతున్నారు. అలాగే ఇదో ఎంటర్టైన్మెంట్రంగంగా ఉంది. ప్రజలకు వినోదం పంచుతోంది. అయితే సినిమాల మాటున దోపిడీ జరుగుతోందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. ప్రధానంగా సినిమా థియేటర్ల లో టికెట్ల ధరలు సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్నాయి. అక్కడ లభించే కూల్ డ్రింక్స్, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలంటే సామాన్యుడికి వీలుపడదు. సెలవు రోజున సగటు చిన్న కుటుంబం సినిమాకు వెళ్తే.. జేబులో వెయ్యి రూపాయలు ఉండాల్సిందే. అంతలా బాదుడు ఉంటోంది. ఒక సినిమా పది రోజులు ప్రదర్శిస్తేనే హిట్ టాక్ వచ్చే రోజులు ఇవి. అందుకే ఆ కొద్ది రోజుల్లోనే ప్రేక్షకుడి నుంచి బాదుడు తప్పడం లేదు. అందుకే థియేటర్లకు రాయితీలు ఇవ్వాలి. ఆపై సినిమా షూటింగులకు తగ్గట్టు ఏపీని విస్తరించాలి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఇవి చేస్తేనే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరిస్తుంది. నలుగురికి ఉపాధి దొరుకుతుంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. కానీ ఇంతవరకు తెలుగు సినీ పరిశ్రమ విస్తరణ జరగలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప కార్యరూపం దాల్చలేదు. సినీ పరిశ్రమ ద్వారా తెలంగాణకు ఆదాయం వస్తుంటే.. మార్కెట్ విస్తరణకు మాత్రం ఏపీ ఉపయోగపడుతోంది. చిన్న సినిమాల నుంచి పెద్ద సినిమాల వరకు ఎవరికీ వారే సినిమా టిక్కెట్ల ధర పెంపునకు ఏపీ ప్రభుత్వ అనుమతి తీసుకుంటున్నారు. కానీ ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరించాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరణకు అవసరమైన అనుకూల పరిస్థితులు ఉన్నాయి. కానీ ఎక్కడో ప్రయత్న లోపం జరుగుతోంది. ఆపై సినీ పరిశ్రమ నుంచి కూడా మద్దతు కరువవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబుకు సినీ పరిశ్రమ పెద్దలు కలవనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ కలయిక మర్యాదపూర్వకంగా కాకుండా.. ఏపీలో పరిశ్రమ విస్తరణ, సగటు ప్రేక్షకుడకు అదనపు బాదుడు లేకుండా వినోదం పంచడం వంటి చర్యలపై దృష్టి పెడితే ఎంతో మేలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# గద్గర్ అవార్డ్స్ లో గద్దర్ మిస్సింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఖ

ఏం చేసినా వివాదమే.. ఏదో ఒక లోపమే.. సోషల్ మీడియాలో రభస అవుతున్నది. ప్రధాన మీడియా దెప్పి పొడుస్తోంది. అయినప్పటికీ రేవంత్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. చివరికి ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా ఉండడం లేదు.. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. ప్రభుత్వ వైఫల్యమా? విపరీతమైన నిర్లక్ష్యమా? అనేది అంతు పట్టడం లేదు .

అప్పుడెప్పుడో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నంది అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఆ పురస్కారాలను ఇచ్చింది లేదు. కెసిఆర్ ప్రభుత్వం మొత్తానికే ఆ అవార్డులను కోల్డ్ స్టోరేజ్ లో పడేసింది. దాదాపు దశాబ్ద కాలంగా తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం తరఫున అవార్డులు ఇచ్చింది లేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి పురస్కారాలు అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో వాగ్గేయకారుడుగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్ స్మృత్యర్థం అవార్డును ప్రకటించారు రేవంత్ రెడ్డి. గద్దర్ పేరు మీద ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ నటినటులకు, సాంకేతిక నిపుణులకు, ఇతర బృందాలకు పురస్కారాలను అందిస్తామని వెల్లడించారు. అంతేకాదు అవార్డుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సినీ నటి జయసుధ, ప్రఖ్యాత నిర్మాత దిల్ రాజులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, ఇతర సాంకేతిక బృందాలకు అవార్డులను ప్రకటించింది ప్రభుత్వం. శనివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ప్రభుత్వం చేసిన తప్పు వివాదంగా మారింది. సోషల్ మీడియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రికలో రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు ఫోటోలను మాత్రమే ప్రచురించారు. గద్దర్ అవార్డుకు సంబంధించిన ప్రతిమను కూడా అందులో ప్రముఖంగా చూపించారు. అయితే టీజీఎఫ్ఏ పేరుమీద ఈ ఆహ్వాన పత్రికను ముద్రించారు. అయితే ఈ ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించడం మర్చిపోయినట్టున్నారు. ఆహ్వాన పత్రిక ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో వివాదం మొదలైంది. అసలే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి.. బజార్లో నిలబెట్టడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈలోగా ఈ ఆహ్వాన పత్రిక విషయం వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నెగిటివ్ ప్రచారానికి శ్రీకారం చుట్టింది.. ఇన్నేళ్లపాటు అవార్డులు ఎందుకు ఇవ్వలేదు? అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయి%ో% అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ కు అపాయింట్మెంట్ ఇవ్వని విషయాన్ని పక్కనపెట్టి.. రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది.అయితే ఇంత జరుగుతున్నప్పటికీ.. ఇంతలా నెగటివ్ ప్రచారం చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం తరఫునుంచి ఇంతవరకు ఒక్కరు కూడా మాట్లాడలేదు. అఫ్ కోర్స్ ఇటీవల

కాలంలో భారత రాష్ట్ర సమితి ఎన్ని రకాలుగా ఆరోపణలు చేసినా.. ఏ స్థాయిలో విమర్శలు చేసినా.. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన ఉండటం లేదు. ఆ పార్టీలో అధికార ప్రతినిధులు ఉన్నామంటే ఉన్నారు. పదవుల కోసం పైరవీలు చేయడం తప్ప.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప.. వారు పార్టీ కోసం చేస్తున్నది ఏమీ లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక ఎప్పటి లాగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో రెచ్చిపోతోంది. యధావిధిగా కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండిపోతుంది. పాపం చేసింది కూడా చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది. చేసే పనిలో ఫర్ఫెక్షన్ వదిలేసి వివాదాల పాలయ్యే దారుణం ఆ నాయకత్వానిది.. పాపం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఎప్పుడు తన తప్పులు సరిదిద్దుకుంటుందో.. ఎప్పుడు వివాదాలకు ఆస్కారం ఇవ్వకుండా చూసుకుంటుందో..

## డుప్లెసిస్ కెప్టెన్సీ అదుర్స్: చివరి ఓవర్లో 9 పరుగులు.. పార్ట్ టైం బౌలర్ మ్యాజిక్



**హైదరాబాద్ పెన్ పవర్:** గెలవాలంటే చివరి ఓవర్లో 9 పరుగులు చేయాలి. ఈ సమయంలో క్రీజ్ లో ఉన్న బ్యాటర్ కంటే కూడా బౌలర్ పైనే ఎక్కువగా ఒత్తిడి ఉంటుంది. విజయానికి చివరి ఓవర్లో 15 పరుగులు ఉన్నప్పటికీ స్టార్ బౌలర్లను సైతం నమ్మలేని పరిస్థితి.
అయితే ఫాఫ్ డుప్లెసిస్ మాత్రమే ఒక పార్ట్ టైం బౌలర్ కు బంతి అప్పగించి తమ జట్టుకు విజయాన్ని అందించాడు. మేజర్ లీగ్ క్రికెట్ లో శనివారం (జూన్ 14) ముంబై ఇండియన్స్ న్యూయార్క్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ లో ఈ సూపర్ చివరి ఓవర్ డ్రామా చోటు చేసుకుంది. 187 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఎంఐ న్యూయార్క్.. చివరి ఓవర్లో 9 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. ఈ దశలో చివరి ఓవర్ వేయడానికి లెగ్ బ్రేక్ స్పిన్నర్ మొహమ్మద్ మొహ్సిన్ సిద్ధంగా ఉన్నాడు. అయితే డుప్లెసిస్ మాత్రం చివరి ఓవర్ న్యూజిలాండ్ పార్ట్ టైం బౌలర్ డారిల్ మిచెల్ చేతికి ఇచ్చాడు. అప్పటికే మూడు ఓవర్లలో 50 పరుగులిచ్చి భారీగా పరుగులిచ్చిన మిచెల్ కు బౌలింగ్ ఇవ్వడంతో సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. మిచెల్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టాడు. వేరియేషన్స్ చూపిస్తూ ఆరు చక్కని బంతులను వేశాడు. 9 పరుగులు కావాల్సిన దశలో కేవలం 5 పరు గులే ఇచ్చి మ్యాచ్ ను గెలిపించాడు. నాలుగో బంతికి పరుగులేమీ రాకపోగా.. మిగిలిన ఐదు బంతుల్లో 5 సింగిల్స్ వచ్చాయి. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నవీన్ ఉల్ హక్, థిల్లాన్ ఉండడం వలన పరుగులు రాలేదు. దీంతో టెక్సాస్ సూపర్ కింగ్స్ 3 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఎంఐ న్యూయార్క్ 8 వికెట్ల నష్టానికి 182 పరుగులకే పరిమితమై 3 పరుగుల తేడాతో ఓడిపోయింది.

## కొత్త క్యాచింగ్ రూల్.. ఇకపై బౌండరీ దగ్గర అలా పడితేనే ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఐసీసీ బౌండరీల దగ్గర పట్టే క్యాచ్ ల విషయంలో మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ క్రికెట్‌లో కొత్త క్యాచ్ నియమాన్ని తీసుకురాబోతున్నాయి. బ్యాటర్ బంతిని బౌండరీని తరలించే క్రమంలో బౌండరీ దగ్గర ఫీల్డర్లు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా కనిపిస్తాయి. సిక్సులు, ఫోర్లు వెళ్లే బంతిని ఫీల్డర్లు తమ అత్యుత్తమ ఫీల్డింగ్ సామర్థ్యాలతో అడ్డుకొని అద్భుతమైన క్యాచ్ లు అందుకుంటారు. ఈ క్రమంలో బౌండరీని పదే పదే దాటుతూ ఆ తర్వాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి క్యాచ్ లతో బ్యాటర్లకు అన్యాయం జరుగడమే కాదు.. వివాదాలకు దారి తీస్తున్నాయి. దీంతో ఈ రూల్ కు చెక్ చెబుతూ మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ కీలక ప్రకటన చేసింది. ఈ రూల్ ప్రకారం బౌండరీ లైన్ వెలుపల అనేక సార్లు గాల్లోకి ఎగిరి బంతిని పట్టుకునే క్యాచ్‌లను నాటౌట్ గా పరిగణించనున్నారు. ఫీల్డర్ బౌండరీ రోప్ దాటి ఉన్నప్పుడు బంతిని ఒక్కసారి మాత్రమే తాకగలడు. మొదటి టచ్ తర్వాత, క్యాచ్ పూర్తి చేయడానికి ఫీల్డర్ ఫీల్డ్ లోపలికి రావాలి. గతంలో ఒక ఫీల్డర్ బౌండరీ దాటి బంతిని గాల్లోకి అనేకసార్లు విసిరేయవచ్చు. పాదాలు బౌండరీ లైన్ తాకకపోతే ఎన్ని సార్లైనా బౌండరీ రోప్ టచ్ చేయవచ్చు. కానీ ఇప్పుడు ఒకసారి మాత్రమే బౌండరీ రోప్ దాటాలి. అదే విధంగా బంతిని ఫీల్డర్ మొదటిసారి బౌండరీ వెలుపల నుంచి తాకిన సమయంలో.. అది క్యాచ్‌గా పరిగణించాలంటే ఆ ఫీల్డర్ తప్పనిసరిగా మైదానం లోపల ల్యాండ్ అవ్వాలి. లేకపోతే తన సహచరుడు క్యాచ్ పూర్తి చేసే ముందు ఫీల్డర్ తిరిగి మైదానంలోకి రాలేకపోతే బౌండరీగా లెక్కిస్తారు.

## ట్రోలింగ్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ వరకు: బవుమాకు లార్డ్స్ ప్రేక్షకులు అరుదైన గౌరవం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. మూడో రోజు సౌతాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 70 పరుగులు వద్ద బ్యాటింగ్ చేసిన ఈ సఫారీ కెప్టెన్ నాలుగో రోజు 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. నాలుగో రోజు బ్యాటింగ్ కు దిగి ఓవర్ నైట్ స్కోర్ కు ఒక్క పరుగు మాత్రమే జోడించాడు. కమ్మిన్స్ వేసిన ఇన్నింగ్స్ 59 ఓవర్ చివరి బంతిని బవుమా బ్యాట్ ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్ళింది. దీంతో జట్టు స్కోర్ 217 పరుగుల వద్ద సౌతాఫ్రికా మూడో వికెట్ కోల్పోయింది. బవుమా ఔటై పెవిలియన్ కు వెళ్తున్న సమయంలో లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రోటీస్ కెప్టెన్ ఆటకు ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు కొడుతున్న
వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభంలో హామ్ స్ట్రింగ్‌తో ఇబ్బంది పడినా జట్టు కోసం పట్టుదలతో బ్యాటింగ్ చేశాడు. చికిత్స అందించినప్పటికీ.. పరుగెత్తడం కష్టంగా ఉన్నప్పటికీ బవుమా పోరాడిన తీరు అద్భుతమనే చెప్పాలి. మార్క్రంతో కలిసి బవుమా మూడో వికెట్ కు 147 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.
మ్యాచ్ విషయానికి వస్తే సౌతాఫ్రికా విజయం దిశగా దూసుకెళ్తుంది. నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సఫారీలు ప్రస్తుతం 71 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ఓవర్ నైట్ బ్యాటర్ బవుమా (66), స్టబ్స్ (8) ఔటయ్యారు. క్రీజ్ లో మార్క్రం (120) ఉన్నాడు. సౌతాఫ్రికా గెలుపుకు మరో 40 పరుగులు అవసరం. మరోవైపు ఆస్ట్రేలియా గెలవాలంటే 6 వికెట్లు తీయాల్సి ఉంది.

## గోపీచంద్ 33..ఇద్దరికీ విషమ పరీక్షే!

టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్, అండ్ హీమాన్ ఫిజిక్ ఉన్న హీరోల్లో గోపీచంద్ ఒకరు. హరీఓగా కెరీర్ ప్రారంభించి మళ్లీ విలన్‌గానూ నటించి ఆకట్టుకున్న గోపీచంద్ ఆ తరువాత కథానాయకుడిగా తన మార్కు సినిమాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ వస్తున్నారు. అయితే ఇంత టాలెంట్ ఉన్న ఈ హీరో కమర్షియల్ హిట్ మాట విని ఏళ్లవుతోంది. – సీటీమాం– తో ఫరవాలేదు అనిపించుకున్నా కమర్షియల్ బ్లాక్ బస్టర్లని మాత్రం ఇంత వరకు సొంతం చేసుకోలేకపోయాడు.మారుతిని నమ్మి – పక్కా కమర్షియల్ అన్నా..శ్రీవాసుని నమ్మి రామబాణం వేసినా.. కన్నడ దర్శకుడిపై నమ్మకంతో – భీమా– చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి శ్రీను వైట్ల హిట్టిస్తాడని విశ్వసిస్తే – విశ్వం– అడ్రస్ లేకుండా పోయింది. హిట్ సినిమా చేయాలని, ట్రాక్‌లోకి మళ్లీ రావాలని గోపీచంద్ చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో తను సంకల్ప్‌రెడ్డిని నమ్మి ఓ భారీ యాక్షన్ డ్రామాని చేస్తున్నాడు. – ఘాజీ– సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న సంకల్ప్‌రెడ్డి ఆ తరువాత అంతరిక్షం 9000 KMPH, హిందీతో IB71 సినిమాలు చేసి నిరాశపరిచాడు. ఇప్పుడు హిట్టు కోసం ఎదురు చూస్తున్న గోపీచంద్‌తో కలిసి ఓ భారీ ఫాంటసీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్‌పై ఈ మూవీని శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. గోపీచంద్ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ గ్లింప్స్‌తో పాటు హీరో లుక్‌ని విడుదల చేశారు. గ్లింప్స్‌లో గోపీచంద్ లుక్, ఆయన మేకోవర్, వారియర్‌గా కనిపిస్తున్న తీరు సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. కెరీర్ ప్రారంభం నుంచి కొత్త తరహా కథలకు ప్రాధాన్యతనిచ్చే సంకల్ప్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్ కోసం సరికొత్త వారియర్ కథని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న గోపీచంద్‌కి కావాల్సింది ఇలాంటి కథే కావడం, ఆయన గెటప్ కూడా అందుకు తగ్గట్టుగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరి దృష్టి పడింది.
అయితే చాలా కాలంగా సరైన హిట్టు కోసం ఎదురు చూస్తున్న హీరో గోపీచంద్‌కు, ఘాజీ తరువాత హిట్టు మాట వినని దర్శకుడు సంకల్ప్‌రెడ్డికి ఈ ప్రాజెక్ట్ ఓ విషమ పరీక్ష అని చెప్పక తప్పదు. వీరిద్దరు చాలా కాలంగా సక్సెస్ కోసంఎదురు చూస్తున్న నేపథ్యంలో ఈ సినిమా వారి కెరీర్‌కు కీలకంగా మారనుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సంకల్ప్‌రెడ్డి, హీరో గోపీచంద్ ఈ ప్రాజెక్ట్‌ని నెవర్ బిఫోర్ అనే స్థాయిలో తెరపైకి తీసుకురాగలిగితే అనుకున్నట్టుగా ఇద్దరూ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకోవడం ఖాయం.






హరి హర వీర మల్లు ప్రమోషన్స్ ప్రారంభించిన నిధి అగర్వాల్



ఎత్నిక్ గ్లామ్‌లో శ్రీముఖి యాంకర్ రింగ్ హార్ట్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com